


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 12 జూన్ 2025 | పేజీలు 8


## గుడ్ల సరఫరా టెండర్లకు
# రాజకీయ గ్రహణం



- పౌల్ట్రి మాఫియా కోసం గూడుపుఠాణి
- నిబంధనలు మార్చేందుకు అధికారుల యత్నాలు
- ప్రభుత్వ పెద్దలపై గుత్తేదారుల ఒత్తిడి
- ముచ్చటగా మూడు సార్లు వాయిదా
- అసలు ఏం జరుగుతుందన్నపై చర్చ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ పథకం అయిన ఆరోగ్యశ్రీలో నిబంధనలు మార్చే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఈ పథకం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు కోడి గుడ్లను సరఫరా చేస్తున్నారు. సమీపంలోని పౌల్ట్రిల నుండి గుడ్లను తీసుకొని అంగన్‌వాడీలకు సరఫరా చేయాలని మార్గదర్శకాలు ఉన్నాయి. అయితే గడిచిన రెండెండ్ల క్రితం ఈ విధానం ద్వారానే ప్రభుత్వం టెండర్లు పెట్టి గుడ్ల సరఫరా చేస్తున్నది. ఇప్పుడు ఆరోగ్య శ్రీ పథకం ఉద్దేశ్యం ప్రక్కదారి పట్టేలా నిబంధనలు మార్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్ల సరఫరాకు సంబంధించి టెండర్లకు రాజకీయ గ్రహణం పట్టుకుంది. పౌల్ట్రీ రైతుల సంక్షేమాన్ని విస్మరించి పౌల్ట్రి మాఫియాకు సహక రించేలా ఉన్నత స్థాయిలో గూడుపుఠాణి నడుస్తుందని విశ్వనీ యంగా తెలుస్తుంది.

### మంత్రి సీతక్క జోక్యం చేసుకోవాలి...

మహిళ శిశు సంక్షేమ ద్వారా అమలు జరుగుతున్న ఆరోగ్యశ్రీ పథకంపై రాష్ట్ర మంత్రి సీతక్క జోక్యం చేసుకోవాలని పలువురు పౌల్ట్రి రైతులు కోరుతున్నారు. అంగన్‌వాడీ సెంటర్లకు గుడ్ల సరఫరా సకాలంలో జరిగేలా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.

2లో

## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**మక్తల్ మేజర్‌న్యూస్:** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ మక్తల్ మండలం ఖానాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తిచేసే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కలలను సాకారం చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- వనపర్తి నియోజకవర్గంలో రూ :175 కోట్ల ఖర్చుతో 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం**
**- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరీ పంపిణీ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ కలలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పేర్కొన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాజరయ్యారు. వనపర్తి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు గాను మొదటి దశలో 770 ఇళ్ళు మంజూరు చేయగా రెండవ దశలో 2730 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి బుధవారం మంజూరు పత్రాల పంపిణీ చేశారు. మొదటి, రెండవ దశలో మంజూరు చేసిన ఇళ్లను కలుపుకొని ఘనపూర్ మండలానికి 402, గోపాల్పేట 419, పెబ్బేరు 355, పెబ్బేరు మున్సిపాలిటీకి 143, పెద్దమందడి 376, రేవల్లి 205, ఎదుల 162, శ్రీరంగాపూర్ 266, వనపర్తి మండలానికి 453, వనపర్తి మున్సిపాలిటీకి 575, మూసాపేట 14, అడ్డకుల 60 వెరసి 3430 ఇళ్లను జిల్లా కలెక్టర్ ద్వారా ఆమోదం పొంది మంజూరు పత్రాలు జారీ చేయడం జరిగింది.

మిగతా 2లో

## ఎస్సీ, ఎస్టీల, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

**- ఎస్సీ ఎస్టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య**



**నాగర్ కర్నూల్, మేజర్‌న్యూస్:** ఎస్సీ, ఎస్టీల, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలనిఎస్సీ ఎస్టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, అని సంబంధిత శాఖలతో సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై సూచనలు, వసతి గృహాల్లో విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లాలో పదవ తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించి, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ ఛైర్మన్ అభినందించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం, జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్, పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, భూ సమస్యలు, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,నీలా దేవి, రాంబాబు నాయక్,రెణికుంట్ల ప్రవీణ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, %ా% జిల్లాలో పెండింగ్‌గా

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
12 జూన్ 2025

## రాజకీయ గ్రహణం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ పెద్దలపై గుత్తేదారులు ఒత్తిడి పెంచుతున్న కారణంగా నిబంధనలు మార్చేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ముచ్చటగా మూడుసార్లు గుడ్ల సరఫరా టెండర్లు వాయిదా బడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 200 మందికి పైగా టెండర్ దారులైన పౌల్ట్రి రైతులు పోటీ పడుతు టెండర్లకోసం ఎదురు చూస్తున్నారు. ఈ టెండర్లలో ఎందుకు జాప్యం జరుగుతుంది? సాంకేతిక కారణాలా?, రాజకీయ నేతల జోక్యమా?, లేక ఉన్నత అధికారుల నిర్లక్ష్యమా?, నిబంధనలు మార్చే కుట్రలా? అనే విషయాలపై స్పష్టత లేకపోవడంతో పౌల్ట్రి రైతులలో అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. గుడ్ల సరఫరా టెండర్లను మార్చ్ 30, 2025లో పిలిచారు. ఆ తరువాత మే నెల 2025లో మళ్ళి పిలిచారు. ఇప్పుడు జూన్ 5వ తేదీన మరోసారి టెండర్లు ఆహ్వానించారు. కాని ఏమి జరగకపోవడంతో ఈ టెండర్ల ప్రక్రియ ముచ్చటగా మూడుసార్లు వాయిదా పడినట్లు అయింది. ఇదిలా ఉండగా మార్కెట్ రేటు కంటే అధికరేటుకు రాష్ట్ర ప్రభుత్వం గుత్తెదారులకు టెండర్లు అప్పగించడంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా ఉంది. అధికార వర్గాల కథనం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 5 కోట్ల గుడ్లను అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. గుడ్డుకు 1 రూపాయి ఎక్కువ ఇచ్చి కొనుగోలు చేసిన ప్రభుత్వానికి నెలకు 5 కోట్లు, ఏడాదికి 60 కోట్లు నష్టం జరిగే పరిస్థితి కనిపిస్తుంది.

## ఎస్సీ, ఎస్టీల, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు.అన్ని రకాల పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్య, ఉపాధి, డి ఆర్ డి ఏ, జిల్లా పంచాయతీ రాజ్, అటవీ, ప్లానింగ్, సాంఘిక సంక్షేమ, వ్యవసాయ శాఖ, జిల్లా పరిషత్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, విద్యుత్ శాఖ, నాలుగు మున్సిపల్ కమిషనర్లు, ఎక్సైజ్ శాఖ, ఆర్డీవోలు, డిఎస్పీలు, ప్రభుత్వ శాఖల ద్వారా ఎస్సీ వర్గాలకు అమలవుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాల గురించి సమీక్షించారు. ప్రభుత్వ శాఖలో ఎస్సీ ఎస్టీలకు అమలు చేస్తున్న, అభివృద్ధి అంశాలపై వారిగా అమలు, పనుల పురోగతిని అధికారులు వివరించారు. ముఖ్య ప్రణాళిక అధికారి పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టవద్దని, ఎక్కడైనా నిధులు దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. జిల్లాలో షెడ్యూల్ కులా లు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్య లు తీసుకోవాలని సూచించారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డి.వి.యం.సి)వెంటనే ఏర్పాటు చేస్తామని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం, ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్షతను నిరోధించడానికి, వారి హక్కులను రక్షించడానికి జిల్లా లో పకడ్బందీగా సివిల్ రైట్ డేలను పకడ్బందీగా నిర్వర్తించి, చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సమాజంలో వివక్షతను తొలగించడానికి మరియు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సివిల్ రైట్ డే లు దోహదపడతాయని అలాంటి కార్యక్రమాలను జిల్లాలో విరివిగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో విద్యాశాఖను పకడ్బందీగా అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న జిల్లా కలెక్టర్, ను విద్యాశాఖ అధికారిని, అభినందించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి కమిషన్ చైర్మన్ సభ్యులు సూచించిన సలహాలు సూచనలను స్వీకరించి వారి అభ్యున్నతికి మరింత సమర్థవంతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎస్సీ ఎస్టీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు లబ్ధి తదితర అంశాల వారిగా చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వివరించారు. జిల్లాలో ఎస్సీ , ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, నష్టపరిహారం చెల్లింపులు, రెసిడెన్షియల్ పాఠశాలల వంటి వివరాలు కలెక్టర్ వివరించారు. జిల్లాలోని పాఠశాలల్లో 10వ తరగతి రాష్ట్రస్థాయిలో 13వ స్థానంలో నిలిచిందని, ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టి కోటా ప్రకారం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ,విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు, ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై బాధితుల సమస్యల పరిష్కారంపై వినతి పత్రాలను తీసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు



**కొత్తపల్లి: మేజర్ న్యూస్ :** కాళేశ్వరం కమిషన్ ముందు మాజీ సీఎం కేసీఆర్ విచారణకు వెళు తున్న సందర్భంగా బిఆర్ఎస్ అధినేత కు మద్దతుగా కొడంగల్ నియోజకవర్గం కొత్తపల్లి మండలం నుండి బిఆర్ఎస్ శ్రేణులు, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో కలిసి హైదరాబాద్ కు భారీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# పారదర్శకత లోపించిన డివిజన్ల విభజన

### - బిసి మహాసభ అధ్యక్షుడు వేటగాడు శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ మునిసిపల్ కార్పోరేషన్ డివిజన్ ల ఏర్పాటు లో పారదర్శకత లోపించిందనీ అధికార పార్టీ కి అనుగుణంగా విభజన అభ్యంతరకరమని బీసీ మహాసభ జాతీయ అధ్యక్షుడు వేటగాడు శ్రీనివాస్ ముదిరాజ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు బుధవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని గార్డెన్ దాబాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు మైనార్టీ వర్గానికి అనుకూలంగా వార్డుల విభజన ఉందని ఇది ప్రజాస్వామ్యం కాదని ఆయన అన్నారు అధికార పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక బంగపడి గెలవలేమని భయంతో మైనార్టీల ఓట్లతో గెలవాలని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.జాతీయ ప్రాంతీయ రహదారులను లేదా ముఖ్య రహదారులను ప్రామాణికంగా తీసుకోకుండా ఒకే సామాజిక వర్గానికోసం అక్రమాలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. నిభంధనలను పాటించకుండా గోప్యంగా డివిజన్ ల ఏర్పాటు చేయడం అప్రజాస్వామ్యం బిసి రేసిర్వేషన్ వచ్చిన కూడా ఇక్కడ ఒకే సామాజిక వర్గం లేదా మతం వారి ప్రభావం ఉండబోతుందంటే ఇది బిసి లకు తీవ్ర అన్యాయం అధికార పార్టీ మార్కు తో డివిజన్ ల ఏర్పాటు అక్రమమన్నారు. జిఓ. ఆర్‌టి నెం. 269 2.29-09-2025 50 60 2 2 మునిసిపల్ కార్పోరేషన్ లో మొత్తం 1996602 ఓటర్లు ఉన్నట్లు మునిసిపల్ అధికారులు తెలిపారనీ. ఈ ప్రకారం 60 డివిజన్ లకు రమారమి 3200 ఓటర్లు ఉండాలి ఎక్కువకు ఎక్కువ 3500 తక్కువకు తక్కువ 2900 ఓటర్లు ఉండాలనే నిభందన (10%) ఎక్కువ తక్కువ . కాని ఏకంగా 14 వార్డులో 4,949 ఓట్లు అంటే 2000 ఓట్లు ఎక్కువ వచ్చినట్లు ఆరోపణలు వచ్చాయి. అంటే ఇది పూర్తిగ ఏకపక్షంగా ఒక పార్టీ కి లేదా ఒక వర్గానికో మేలుచేయడానికి అధికారులు ప్రజా ప్రతినిధులు కుమ్ముక్కై చేసిన కుట్రగా భావించ వలసి వస్తుందన్నారు. ఏకంగా 30 వార్డు లలో ఒకే వర్గానికి చెందిన ఓటర్లను చేర్చి వార్డులను విభాజించడమంటే ఇది పూర్తిగా అప్రజాస్వామికం ఏక పక్ష ప్రక్రియ అని దీన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని అవసరమైతే న్యాయస్థాలను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సారంగి లక్ష్మి కాంత్ మాట్లాడుతూ డివిజన్ ల ఏర్పాటు చిత్ర పటాన్ని కూడా నోటీసు బోర్డులపై వేయకుండా జాగ్రత్త లు తీసుకున్నారంటే అధికారపర్తి కను సన్నలలో ఈ తతంగం జరిగినట్లు నిర్ధారణ అవుతుందనీ తెలిపారు. ఎక్కడస్టార్టింగ్ పాయింట్ ఎక్కడ ఎండింగ్ పాయింట్ చెప్పలేని దుస్థితి లో అధికారులున్నారు.డివిజన్ ల ఏర్పాటులో ముఖ్య రహదారులను ప్రామాణికంగా తీసుకొని వార్డులోని అనుభవజ్ఞులను సీనియర్ సిటిజన్స్ ను సంప్రదించి హద్దులు ఏర్పాటు చేసి సమాన ఓటర్లు వచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రామచంద్రయ్య మాట్లాడుతూ అధికార పార్టీ కి వత్తాసు పలికి ఒక మతానికి చెందిన ఓటర్లను కలుపుతూ ఆ వార్డును / డివిజన్ లో నిర్ణయాత్మక శక్తి గా మార్చడం చాలా అభ్యంతరకరం అన్నారు అనుభవం లేని సిబ్బందితో సర్వే చేయిస్తూ శాస్త్రీయ పద్ధతికి నీళ్ళు వదిలి తొందరపాటు కు పాల్పడుతున్న మునిసిపల్ కమీషనర్ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు ఒకే సామజిక వర్గం వారు కావడం కూడా ఇక్కడ అక్రమాల కు కారణం అన్నారు. కార్పోరేషన లోని డివిజన్ ల విభజన ప్రక్రియ లో అఖిల పక్ష నాయకుల తో ప్రజా సంఘాల తో ఒక సమీక్ష ఏర్పాటు చేసి లోపాలను సరిచేయాలనీ తెలంగాణ బిసి మహాసభడిమాండ్ చేస్తుందన్నారు. కావున జిల్లా కలెక్టర్ ఈ విషయం లో పూర్తి గా విచారణ జరిపి ప్రభుత్వ నిభందల మేరకు డివిజన్ ల ఏర్పాటు చేసి పారదర్శకంగా పాలన ఉందని ప్రజలకు చూపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెన్నశెట్టి కుమ్మరీ రాంచంద్రయ్య, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగి లక్ష్మిక్రాంత్ బిసి మహాన సభ జిల్లా ఉపాధ్యక్షులు హరిప్రకాశాశ్ గౌడ్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్, కోశాధికారి విష్ణు డాక్టర్ జి.బస్వరాజ్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పీసీసీ నూతన కార్యవర్గంలో భాగంగా ఎన్నిక




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** తెలంగాణరాష్ట్ర పీసీసీ నూతన కార్యవర్గంలో భాగంగా ఎన్నికైన మహబూబ్‌నగర్ కాంగ్రెస్ నాయకులు ఏపి మిథున్ రెడ్డిని మరియు సీనియర్ నాయకులు సంజీవ్ ముదిరాజ్‌ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియమించిన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపి మిథున్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి,రాష్ట్ర నాయకత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ...ఇది నాకు పదవి అని కాకుండా పార్టీ నాపై పెట్టిన బాధ్యతగా రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యక ర్తలతో కలిసి కృషి చేస్తా,ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి,రాష్ట్ర అభివృద్ధి కోసం ఆహార్నిషలు కృషి చేస్తా అని ఏపి మిథున్ రెడ్డి అన్నారు. మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, జిల్లా ఎస్సి సెల్ ప్రెసిడెంట్ సాయిబాబా , మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఫయాజ్, మునిసిపల్ వైస్ ఛైర్మన్ షబ్బీర్ ,రాములు యాదవ్, గంజి ఆంజనేయులు, మాక్సూద్, అజ్మత్ అలీ, గులాం జహీర్, రహీం, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కలలను సాకారం చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

మరో 70 లబ్ధిదారులను గుర్తించాల్సి ఉంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం, పట్టణం లేదని చెప్పారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున 3500 ఇండ్లకు రూ.175 కోట్లు కేవలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వెచ్చిస్తున్నామని తెలిపారు. ఈ రోజు రూ.50 కోట్ల విలువగల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు స్వీకరించిన లబ్ధిదారులు 45 రోజులలో ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గత పాలకులు మోసపూరితంగా తెచ్చిన ధరణి ని బంగాళాఖాతంలో పడేసి, రైతుల భూ సమస్యలను శాశ్వత పరిష్కారం కోసం భూ భారతి చట్టం అమలు పరుస్తూ, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ పారదర్శకంగా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్, అధికారులను అభినందించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం భారత దేశ చరిత్రలో లేని విధంగా 26 లక్షల మంది రైతులకు 21 వేల కోట్లతో రుణమాఫీ, సన్నబియ్యం కు 500 రూపాయలు బోనస్, ఆడ బిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 200 లోపు యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. హైదరాబాదులో జూబ్లీహిల్స్ లో బంజారాహిల్స్ లో వనపర్తిలో ఉన్న శ్రీమంతులు తింటున్న సన్న బియ్యం మూడు కోట్ల పది లక్షల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సార్థకమవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజురుకు గాను ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవతో అదనంగా 600 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీ, మండలంలో 1028 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు వనపర్తి జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్మించిన మోడల్ ఇంటిని పరిశీలించాలని, 400-600 చదరపు అడుగుల విస్తీర్ణం లో ఇండ్ల నిర్మాణం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చూసేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని గృహ నిర్మాణం శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు కేవలం రవాణా ఖర్చుతో ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తుందన్నారు. నాలుగు దశలలో ఐదు లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలలో జామ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ ప్రసాద్, హౌసింగ్ డి. ఈ విటోభా, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలు'చిన్నారుల భవితకు పునాదులు : తహసిల్దార్,ఎంపీడీఓ




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పసిప్రాయం నుంచే చిన్నారి బాల బాలికలలోచదువు నేర్పించడంలో అంగన్‌వాడీ కేంద్రా ల పిల్లల భవిష్యత్‌కు పునాదులని మండల తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొ న్నారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్మాత్మకంగా చేపట్టిన అమ్మ మాట-అంగ న్‌వాడీ బాట కార్యక్రమాన్ని తహసిల్దార్ శ్రీనివాస్ కారుకొండ గ్రామంలో, ఎంపీ డీవో జయరాం నాయక్ పోమాల గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2.5-5ఏళ్ల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి వారికి విద్య నేర్పించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. ఎంపీఓ భద్రూ నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజరాజేశ్వరి,పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ రెడ్డి, రాజు, అంగన్వాడి టీచర్స్ మంజుల,చెన్నమ్మ పాల్గొన్నారు.

## పేట అభివృద్ధిపై ఎంపి డికే అరుణ ప్రత్యేక దృష్టి
### కేంద్ర మంత్రులతో వరుస భేటీలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా అభివృద్ధి పై పాలమూరు ఎంపి డి కే అరుణ ప్రత్యేక దృష్టి సారించారు అందులో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా బెటి అయ్యి వివిధ పథకాలను మంజూరు చేయాలని పనులు ప్రారంభించా లని కోరుతున్నారు. పార్లమెంట్ పరిధిలోని సమస్యలపై వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అవుతున్నారు. బుధవారం కేంద్రం రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ ను కలిసినారాయణపేటలో సైనిక్ స్కూల్ ఏర్పాటు ప్రక్రియపై చర్చించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ అసమర్ధత వల్ల సైనిక్ స్కూల్ ఏర్పాటు ప్రక్రియ ఆగిపోయిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సాధ్యమైనంత త్వరగా నారాయణపేటలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపి ప్రతిపాధనలపై కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ సానుకూలంగా స్పందించారు.అంతకు ముందు రోజు కృష్ణ వికారాబాద్ కొత్త రైల్వే లైన్ పనులు వెంటనే ప్రారంభించాలని రైల్వే శాఖ మంత్రి నీ కలిసి కోరారు.

## అసంపూర్తిగా నిర్మించిన పెబ్బేరు వనపర్తి రోడ్డును పూర్తి చేయాలి : ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తం మహేష్



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం నుండి పెబ్బేరు రోడ్డుకు నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయ ని. రోడ్డు మాత్రం పెబ్బేరు నుంచి నాచహల్లి వరకు మాత్ర మే నిర్మాణం చేశారని నచహల్లి నుంచి వనపర్తి వరకు రోడ్డు మరీ అధ్వానంగా తయారైందని గుంతల మయంగా వాహనదారులకు పూర్తిగా ఇబ్బందికరంగా మారి వాహన చోదకులు కింద పడుతున్నారని. వర్షం వస్తే ఈ ఇబ్బంది మరింత ఎక్కువగా ఉంటుందని తక్షణమే అసంపూర్తిగా ఉన్న ఈ బీటీ రోడ్డు నిర్మాణం ను పూర్తి చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. లేనియెడల వాహన చోదకులతో కలిసి ఆర్ అండ్ బి కార్యాలయం ముందు ధర్నా చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అశోక్ ఎత్తం విష్ణు పాల్గొన్నారు.

# ఫరహాబాద్, మల్లాపూర్ చెంచు పెంటలో ఆరోగ్య శిబిరం

### - వటవర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అభిలాష్

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం వొటవర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అభిలాష్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు వైద్య %ఽ% ఆరోగ్య శాఖ మరియు ఐ టి డి ఏ(పీఎం జన్మన్) వారు సంయుక్తంగా కలిసి ఫరహాబాద్ మరియు మల్లాపూర్ చెంచు పెంటలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 72 మందికి ఆరోగ్య పరీక్షలు జరిపి అవసరమైన చికిత్స అందించారు. 39 మందికి రక్త నమూనాలను సేకరించి కేంద్రంలోని తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌కు పంపించారు. వర్షాకాలంలో దోమ కాటు వ్యాధులైన మలేరియా, డెంగు, గురించి వారికి అవగాహన కలిగించి దోమలు పుట్టకుండా కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు శుభ్రమైన నీరు, చేతుల పరిశుభ్రత గురించి అవగాహన కలిగించారు. గర్భవతుల పరీక్షల కొరకు 102 వాహన సేవలువినియో గించు కోవలసిందిగా తెలియజేశారు. గర్భవతులు ప్రసవతేది కంటే పది రోజులు ముందుగా అచ్చంపేట ప్రాంతీయ ఆసుపత్రిలో చేరాలని గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు.




ఐ టి డి ఏ వైద్యాధికారి కళ్యాణ్ సాగర్, శరత్ , పీఎం జన్మన్ వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి,డాక్టర్ మోతిలాల్ నాయక్, అచ్చంపేట ఉప మలేరియా అధికారి బికులాల్, డిపిఎంవో మధుమోహన్, టిపిఎం సేవియా, ల్యాబ్ టెక్నీషియన్ హరిలాల్,హెల్త్ అసిస్టెంట్ రాజేష్ పాల్గొన్నారు.

# మోదీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - రైల్వే బోర్డు సభ్యులు, మాజీ జెడ్పిటిసి ధర్మానాయక్

**లింగాల ,మేజర్ న్యూస్:** నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన దేశానికి స్వర్ణ యుగం లాంటిదని, ఆయన నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ సుపరిపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రైల్వే బోర్డు సభ్యులు, మాజీ జడ్పిటిసి ధర్మానాయక్ అన్నారు. బుధవారం లింగాలలో మండల బిజెపి అధ్యక్షులు గువ్వని నవీన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో దేశం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతున్నదని అన్నారు. గత ప్రభుత్వాల పాలనలో ప్రపంచంలో 10 వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ ఉందని గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వం హయాంలో నాలుగో ఆర్థిక శక్తిగా దేశం ఎదిగిందని అన్నారు. తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ఫలాలు అట్టడుగున్న ఉన్న నిరుపేదలకు అందే విధంగా వాటిపై అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బూత్ స్థాయి కార్యకర్త నుంచి



ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో బిజెపి పార్టీ నుంచి పోటీ చేసి సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, సైదులు, బీజేవైఎం మండల కార్యదర్శి సాయి సాగర్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు సలేశ్వరం,విష్ణుచారి, మహేశ్వరం హేమంత్ , వెంకటయ్య , సత్యనారాయణ, మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు ఎరువులు సబ్సిడీపై ఇవ్వాలి

### - సిపిఎం జిల్లా నాయకులు చిలుక బాల్ రెడ్డి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకులు చిలుక బాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సరితా రెడ్డికి వినతిపత్రం అందజేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పెండింగ్ లో ఉన్న రైతు భరోసా డబ్బులు వెంటనే రైతుల అకౌంట్ లో జమ చేయాలని డిమాండ్ చేశారు, వానాకాలం సీజన్ ప్రారంభమైందని రైతులు దుక్కులు దులుకొని సిద్ధంగా ఉన్నారని సబ్సిడీపై విత్తనాలు ఎరువులు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు,



జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య, పులిజాల పరుశురాములు, సిపిఎం నాయకులు చెన్నయ్య జగన్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి

### - విషాదంలో గుడిబండ గ్రామం

**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని సరదాగా గడిపి ఇంటికి చేరుతున్న అడ్డాకుల మండల పరిధిలోని గుడిబండ కు చెందిన ముగ్గురు యువకులు ఘోర రోడ్డు ప్రమాదానికి గురై దుర్భరణం పొంది కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చిన విషాద సంఘటన మంగళవారం రాత్రి హైదరాబాద్ లోని ఇబ్రహీంపట్నం దగ్గర నెలకొన్నది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రమాద సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ దగ్గర సమీప బంధువుల చిన్నారి పుట్టినరోజు వేడుకలలో పాల్గొనడానికి మూడు దాయాదుల కుటుంబాలకు చెందిన ముగ్గురు యువకులు వాస పవన్ కుమార్ (25) వాస సాయికుమార్( 21)వాస రాఘవేందర్ (20) మరో నలుగురితో కలిసి హైదరాబాదు నుండి మంగళవారం సాయంత్రం నాగార్జునసాగర్‌కు చేరుకున్నారు. అక్కడ పుట్టినరోజు వేడుకల్లో బంధువులతో, చిన్నారులతో సరదాగా గడిపారు. రాత్రి నాగార్జునసాగర్ నుండి గుడిబండకు చేరుకునే క్రమంలో





హైదరాబాద్ కు చెందిన ట్రావెల్ బస్సు మృత్యు రూపంలో అదుపుతప్పి వీరు ప్రయాణిస్తున్న కియా కార్నివాల కారును బలంగా ఢీకొట్టింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు సభ్యుల్లో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. తమ దైనందిన కార్యక్రమాలలో పాల్గొనాలని ఎన్నో ఆశలతో బయలు దేరిన యువకులు మృత్యువాత పడ్డారు. తీవ్ర గాయాలైన వారిని పోలీసులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. కాగా వాస పవన్ కుమార్ కు భార్య ఒక కూతురు ఉంది. ఇద్దరి యువకులకు ఇంకా పెళ్లి కాలేదు. సమీప కుటుంబాలకు చెందిన ముగ్గురు యువకులు దుర్మరణం చెందడంతో గుడిబండ గ్రామంలో విషాదం నెలకొన్నది. సంఘటన తెలిసిన వెంబడే స్థానిక నాయకులు నాగిరెడ్డి, కృష్ణయ్య, రంగారెడ్డి, జగదీష్ తదితరులు బాధిత కుటుంబాలను ఓదార్చి హైదరాబాద్ చేరుకొని శవ పంచినామా కార్యక్రమాలను పూర్తి చేయించారు.

## ఎంఎల్ఏగా వెళ్లి మంత్రిగా తిరిగొచ్చే



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సి ఎం రేవంత్ రెడ్డి ఇటీవల కొంత మందికి మంత్రి పదవులు ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే. ఇందులో భాగంగా మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రస్తుత మంత్రి మొదటి సారిగా తన నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా దామరగిద్ద ఓబీసి మండల అధ్యక్షులు శివకుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువతో సన్మానించి, స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిదంగా మల్ రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గోపాల్ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ యువనాయకులు బోయిని అంజి, అరవింద్ స్వామి అలాగే ముదిరాజ్ సీనియర్ నాయకులు మ్యాకలి హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో బుధవారం జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ మరియు కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరము నిర్వహించారు. ఈ శిబిరాన్ని డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. తారా సింగ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 68 కంటి రోగులను పరీక్షించి వీరిలో 52 మంది కి కంటిశుక్లాలు ఉన్నట్లు నిర్ధారించి కంటి ఆపరేషన్ నిమిత్తమై ప్రత్యేక అంబులెన్స్ లో కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి వినుకొండ తరలించారు. ఈ వైద్య శిబిరంలో రిటైర్డ్ ఆప్తాలమిక్ అధికారి సిహెచ్ గణేష్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. కంటి శుక్లాల ఆపరేషన్కు ఎంపిక చేయబడిన వారిని అక్కడ వీరికి మిగతా కంటి పరీక్షలు జరిపి కంటి ఆపరేషన్ లు ఉచితంగా నిర్వహించి వీరికి కంటి చుక్కల మందులు నల్ల కంటి అద్దాలు ఇచ్చి తిరిగి అచ్చంపేటలో వదలి పెట్టడం జరుగుతుందని వైద్యులు డాక్టర్ గణేష్ తెలిపారు.

## రాజీవ్ యువశక్తి స్కీమును త్వరగా అమలు చేయాలి

### - దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్




**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని లక్ష్మణాచారి భవన్ లో బుధవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్ము భరత్, బండి లక్ష్మీపతి, కలిసి మాట్లాడుతూఈ నెల2 తేదిన రాజీవ్ యువశక్తి స్కీమును అమలు చేస్తామని చెప్పి అమలు పరచకపోవడం పాలకుల నిర్లక్ష్యమ ని ఈ స్కీమును వెంటనే అమలు చేసి దరఖాస్తు చేసుకున్న ప్రతి దళితునికి ఉపాధి కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానిడిమాండ్ చేశారు అదేవిధంగా గత 11 సంవత్సరాల నుండి ఎస్సీ కార్పొరేషన్ నిధులు, ఇండస్ట్రి యల్ పాలసీ ద్వారా రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేసి లోన్లు తీసుకున్న దళితులను ఆదుకోవాలని లేని పక్షంలో త్వరలోనే జిల్లా వ్యాప్త ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉష అన్న, శివశంకర్, సురేష్, శ్రీను, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం స్ఫూర్తిదాయకం

### - ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్

**మాగనూరు మేజర్‌న్యూస్:** శ్రీలక్ష్మినరసింహ స్వామీ ఆలయ అభివృద్ధికి భక్తులు చేస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమని ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో మక్తల్ (పంచలింగాల)కు చెందిన భక్తులు బిలకంటి శ్రీనివాస్ బిలకంటి శ్రీలత, భక్తిపూర్వకంగా స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించా రని తెలిపారు. వారు నూతన కళ్యాణమంటప నిర్మాణంలో కరెంటు వైరింగ్ కోసం బిలకంటి శ్రీలత శ్రీనివాస్ దంపతులులితమ వంతుగా రూ. 25 వేల ఆర్థిక సహాయా న్ని'ప్రకటించడం నిజంగా అభినందనీయం అన్నారు. ఈ విధమైన సహకారం ఆలయ అభివృద్ధికి దోహదపడుతుందనీ అన్నారు. భక్తుల భాగస్వామ్యం ద్వారా దేవస్థానం మరింత శ్రద్ధగల భక్తులకు సేవలందిం చగలదని మేము విశ్వసిస్తున్నమని అన్నారు.వీరి సేవా భావానికి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని తెలిపారు.

## జిల్లాలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

### - అంగరంగా వైభవంగా కడేద్దుల ఊరేగింపు



**నారాయణ పేటజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఏరువాక పౌర్ణమి అంటే! రోళ్ళు పగిలే రోహిణి కార్తె వెళ్లి, తొలకరి చినుకులను తెచ్చే మృగశిర కార్తె రాకను స్వాగతిస్తూ జరుపుకునేదే ఏరువాక పౌర్ణమి. వర్ష ఋతువు ప్రారంభంలో వచ్చే ఏరువాక పౌర్ణమి రోజు రైతులు ఎద్దులను, నాగలిని పూజించి దుక్కి దున్నడం ప్రారంభించేవారని ఈ పండుగ గురించి ఋగ్వేదంలో వివరించారు అంతేకాకుండా కర్షకుల పండుగ ఏరువాక పౌర్ణమి సహజంగా కర్షకుల పండుగ. భూదేవిని నమ్ముకొని పంటలు పండించే రైతులు వర్ష ఋతువు ఆరంభంలో తొలకరి చినుకు కోసం ప్రార్థిస్తూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండి దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఏరువాక పౌర్ణమి రోజును వేడుకగా జరుపుకుంటారు. అంతేకాకుండా ఏరువాక పూజపున్నమి రోజున మట్టిని నమ్మి కష్టించి పని చేసే రైతులు భూమి పట్ల, సమస్త ప్రకృతి పట్ల తన భక్తి ప్రపత్తులు చాటుకుంటూ తమకు వ్యవసాయంలో చేదోడుగా ఉండే ఎద్దులను శుభ్రంగా కడిగి వాటి కొమ్ములకు రంగులు పూసి, రకరకాల గజ్జెలు, గంటలు, పూసల దండలతో, పూల దండలతో సర్వాంగసుందరంగా అలంకరిస్తారు. అనంతరం పొంగలి ప్రసాదాలతో, మంగళ వాయిద్యాలతో పొలాలకు ఊరేగింపుగా వెళ్లి అంగరంగ వైభవంగా పొలం దున్నడం ప్రారంభిస్తారు.గోగు నార తోరణాలు.అదే రోజు సాయంత్రం గ్రామంలో ఊరి ముంగిట గోగు నారతో చేసిన తోరణాలను కడతారు. ఈ తోరణాల మధ్యలో అక్కడక్కడా జిలేబీలు, గారెలు, కరెన్సీ కాగితాలు ఎత్తులో కడతారు. దీనినే 'ఏరువాక తోరణం' అని అంటారు. రైతులు తమ తమ పశువులను ఈ ఏరువాక తోరణం కిందుగా పరుగులు పెట్టిస్తారు. అప్పుడు వారు ఏరువాక తోరణం నుంచి తమకు దొరికిన వాటిని తీసుకు వెడతారు. దీనిని వారు అత్యంత పవిత్రంగా భావించి తమ పొలాల్లో, ధాన్యాగారంలో దాచి ఉంచుతారు. అలా చేయడం వలన పంటలు సమృద్ధిగా పండి కరువు ఉండదని రైతుల విశ్వాసం విదేశాలలో కూడా.యూరప్ వంటి విదేశాలలో కూడా 'మే పాన్' అనే పేరుతో ఈ ఏరువాక పూర్ణమిని జరుపుకుంటారు. ఏరువాక పౌర్ణమి పండుగ ఒక్క అన్నదాతకు మాత్రమే కాదు. మనందరికీ పండుగే! ఎందుకంటే రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. దేశమంటే మనమందరం కదా! అందుకే ఈ పండుగ మనందరికీ కూడా పండుగే! ఈ ఏడాది వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ కోరుకునే రైతన్నల పండుగ.

## విద్యార్థుల భవితవ్యం ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుంది

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** విద్యార్థుల భవితవ్యం ఉపాధ్యుల చేతుల్లో ఉంటుందని, ఉపాధ్యాయులు అంకితభావంతో పాఠాలు చెప్పి వారి భవితవ్యాన్ని ఉజ్వలం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం నుండి పాల్గొన్నారు పాఠశాల లు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో మండల విద్యా అధికారులు, మ్యాథమటిక్స్ ఉపాధ్యాయులు, క్లస్టర్ హెడ్మాస్టర్లతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విద్యార్థి అయిన మ్యాథమాటిక్ బాగా నేర్చుకుంటే మిగిలిన సబ్జెక్టుల్లో బాగా రాణించి విజయం సాధిస్తాడని, మ్యాథమెటిక్ సబ్జెక్టు ప్రాధాన్యతను వివరించారు. వనపర్తి జిల్లాలో గత సంవత్సరం 10 వ తరగతి ఉత్తీర్ణతలు రెండు శాతం మెరుగు పరుచుకొని 89 శాతం శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని కానీ రాష్ట్రవ్యాప్తంగా చూస్తే రెండు స్థానాలు పడిపోయి చివరి నుంచి నాలుగో స్థానంలో వనపర్తి జిల్లా నిలబడిందని తెలిపారు. అంటే ఇతర జిల్లాలు మనకంటే ఎక్కువ కష్టపడి ముందుకు పోతున్నాయి అనే విషయం స్పష్టమవుతుందన్నారు. జిల్లాలో అత్యధికంగా మ్యాథమాటిక్ సబ్జెక్టులోనే ఫెయిల్ అయ్యారని గుర్తుచేసారు. అందుకే ఈసారి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రణాళిక ప్రకారం జూన్ 16న పదవ తరగతిలో ప్రవేశించి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ లో ఒక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దాని ఆధారంగా మ్యాథమెటిక్స్ లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి జూన్ 23వ తేదీ నుంచి ఆగస్టు 25 వరకు 45 రోజులు ప్రతిరోజు సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. తిరిగి ఆగస్టు నెలలో మరోసారి మ్యాథమెటిక్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దాని ఆధారంగా విద్యార్థుల పురోగతి తెలుస్తుందన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో విద్యకు చిరునామాగా వనపర్తి జిల్లా ఉండిందని, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు ఉన్నాయని కానీ ప్రస్తుతం విద్యాపరంగా వనపర్తి వెనుకబడిపోతుందని ఇందుకు ప్రధాన కారణం ఉపాధ్యాయులు అంకితభావంతో బోధించకపోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ముఖ్యంగా మ్యాథమెటిక్స్ లో ఐదు నుంచి 10 విద్యార్థుల కంటే ఎక్కువ మంది ఫెయిల్ కావడానికి వీలులేదని ఆదేశించారు. మంచి ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను సన్మానం చేస్తామని, మ్యాథమెటిక్స్ లో ఎక్కువమంది ఫెయిల్ అయిన ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం గోడ పత్రికను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ గని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎగ్జామ్స్ గణేష్, ఎంఈఓ లు మ్యాథమెటిక్స్ ఫోరం టీచర్లు, క్లస్టర్ హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యం కోసం 13న బిజెపి 24 గంటల నిరాహార దీక్ష

### - ఆస్పత్రిలేని జిల్లా కేంద్రంగా మార్చారు
### - జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రజలకు వైద్యం అందకుండా చేసిందనీ నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ విమర్శించారు.బుధవారం నారాయణపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,జిల్లా మహిళా మో ర్చా అధ్యక్షులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ తో కలిసి మాట్లాడుతు జిల్లా ఆస్పత్రిని తరలించడాన్నీ తప్పు పట్టడం లేదని ఇందులో ఎలాంటి రాజకీయం లేదని అన్నారు.జిల్లా కేంద్రంలో ఉన్న ఆస్పత్రిని తరలించినప్పుడు దాదాపు 60 వేల జనాభా ఉన్న జిల్లా కేంద్రంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు ఎందుకు చేయలేదనీ ప్రశ్నించారు.దాంతో పట్టణ ప్రజలు వైద్యానికి దూరమయ్యారనీ అందరూ ప్రైవేట్ ఆస్పత్రులకు వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని అన్నారు.అభివృద్ధి విషయంలో బిజెపి ఎల్లవేళలా సహకరిస్తుందని ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.పట్టణంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు.ముందు ప్రత్యామ్నాయం చూపి ఆస్పత్రిని తరలించాల్సి ఉందన్నారు జిల్లా కేంద్రానికి 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న మెడికల్ కాలేజీ కి ఆస్పత్రిని తరలించి అక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఈ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు.సి ఎం.సొంత జిల్లాలో ఆస్పత్రి లేని పరిస్థితి దాపురించిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బస్తీ దవాఖానలు,పల్లె దవాఖానలు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికి వైద్యం తీసుకు వస్తుంటే జిల్లా కేంద్రంలోనే ఈ ప్రజా ప్రభుత్వ పాలన వైద్యం లేకుండా చేసిందనీ విమర్శించారు.జిల్లా ఆస్పత్రికి బిజెపి వ్యతిరేకం కాదని అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవని అన్నారు.మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి సి ఎం వచ్చిన కనీసం కిలో మీటర్ రోడ్డు వేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.అలాంటి కాలేజీలో జిల్లా ఆస్పత్రి ఏర్పాటు చేసి ప్రజలకు ఏలాంటి వైద్యం అందించాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. పట్టణంలో ఆస్పత్రి ఉన్నపుడు రోజుకు వంద వరకు కాన్పులు అవుతుంటే నేడు 5 కాన్పులు జరగడం లేదని అన్నారు.అలాగే ఓ పి రోగులు ఇక్కడ 5,6 వందల మంది ఉంటే అక్కడ వంద మందికి దాటడం లేదన్నారు రోడ్డు సౌకర్యం లేక విద్యుత్ దీపాలు లేక రోగులు అవస్థలు పడి వైద్యం కోసం వెళ్లాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.ఇది వర్షాకాలం కావడంతో రోగులు ఆస్పత్రికి వెళ్లలేని పరిస్థితి నెలకొన్నదనీ అన్నారు.ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాల్సిన రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు దారి మళ్లిస్తున్నారనీ అన్నారు.గుడ్డిగా ఆస్పత్రిని తరలించడం సరికాదని అన్నారు.వెంటనే జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రినీ ఏర్పాటు చేయాలని,ప్రాథమిక ఆరోగ్య చికిత్సలకు,గర్భిణీలకు స్కానింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని,చిన్న పిల్లలకు వైద్యం కల్పించాలని,జిల్లా ఆస్పత్రికి 24 గంటలు అంబులెన్స్ సౌకర్యం ఉండాలనీ,జిల్లా కేంద్రంలో వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఆస్పత్రి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లతో ఈ నెల 13న జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ ఆధ్వర్యంలో 24 గంటల సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య కీలకం : ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ



**లింగాల ,మేజర్ న్యూస్:** చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకమని వారు పాఠశాలల్లో చేరే నాటికి అక్షరాలు అంకెలు నేర్పి ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం గ్రామాల్లో కొనసాగుతున్నదని ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ అన్నారు. బుధవారం అంబటి పల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాటలో భాగంగా రెండవ రోజు వివిధ కార్యక్రమాలతో పాటు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసిన వారికి ధృవపాత్రాలను అందజేసి ఐదేళ్లు పైబడిన వారికి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మూడేళ్లు దాటిన పిల్లలను గుర్తించి వారి ఇళ్లను సందర్శించి అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను వివరించి ప్రీ ప్రైమరీ స్కూల్ కు పేర్లను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు మానసిక ఒత్తిడికి లోను కాకుండా చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా నిపుణులు రూపొందించిన సిలబస్ ను ఆటపాటలతో బోధిస్తున్నట్లు తెలిపారు.పాఠశాల వాతావరణంకి అలవాటు పడే విధంగా చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదిగా అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జయమ్మ, శాంతమ్మ ,అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీచేసిన తహసిల్దార్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కారుకొండ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం మండల తహసిల్దార్ బాకారము శ్రీనివాస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య ఉప కేంద్రంలో చిన్నపిల్లలకు టీకాలు(వ్యాక్సిన్) నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని,రిజిస్టర్లను,ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలను,ఉపకేంద్రం పరిసర ప్రాంతాలను,సిబ్బంది పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు కృష్ణవేణి, సావిత్రి, పుష్ప, సుజాత, మల్లేశ్వరి, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్సు పాస్ ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### -అఖిల భారతీయ విద్యార్థి పరిషత్



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** పెంచిన విద్యార్థుల బస్ పాస్ ధరలను తగ్గించాలంటూ, ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం డిపో సూపర్డెంట్ పిటి. కుమార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎబివిపి నాగర్ కర్నూల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచిన నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు .విద్యార్థుల బస్సు పాస్ ధర 200 శాతం పెంచటం దుర్మార్గమైన చర్య అని, ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బస్ హామీ కారణంగా వస్తున్న నష్టాన్ని భర్తీ చెయ్యటానికి విద్యార్థుల మీద భారం మోపుతుందని విమర్శించారు.ఒకవైపు బస్సులు లేక మరోవైపు విపరీతమైన చార్జీలతో విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లే అవకాశం తగ్గిపోతుందని అధికారులు బస్సు పాస్ చార్జీలు పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని విద్యార్థులకు పాత బస్ పాస్ చార్జీలే నిర్ణయించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ శివ, శివకుమార్, వెంకటేష్ ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కురుమన్న ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి

### - కొండపైకి ఘాటు రోడ్డు నిర్మాణానికి రూ.110 కోట్లతో ఎమ్మెల్యే భూమి పూజ

### - దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్.** తెలంగాణ ప్రాంత పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధికి స్వామివారి ఆశీస్సులతో కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.బుధవారం శ్రీ కురుమూర్తి స్వామి కొండపైకి ఘాట్ రోడ్ నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారు మెట్లు ఎక్కేందుకు వృద్ధులు, వికలాంగ భక్తులు స్వామిని దర్శించుకునేందుకు ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు.శ్రీ కురుమూర్తి కొండ పైకి ఘాట్ రోడ్డు నిర్మాణం కై ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆలయ అభివృద్ధిలో భాగంగా ఎలిమినేటెడ్ కారిడార్ తో పాటు ఘాటు రోడ్డు నిర్మాణానికి 110 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఎమ్మెల్యే రాష్ట్ర సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.గత స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఘాట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారని, ఆ ఘాట్ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం స్వామి వారు కల్పించిన అదృష్టంగా భావిస్తానని ఆయన తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికై పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మరింతగా ఆలయ అభివృద్ధికి అంకితభావం పనిచేస్తానన్నారు.జాతర ప్రాంగణంలో కాటేజీలు, ఆధునిక అంగులతో కళ్యాణ మండపాలకు 60 కోట్ల ప్రతిపాదనలను అందజేశామని ఆయన తెలిపారు.కొండపైకి ఘాట్ రోడ్ నిర్మాణంతో ఆలయ ముఖచిత్రం మారుతుందని, ఘాట్ రోడ్ నిర్మాణంతో భక్తులు సులభంగా స్వామివారిని దర్శించుకోవచ్చని అని తెలిపారు.ఘాట్ రోడ్ కు సంబంధించిన మ్యాప్ లను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలప్ప, టిపిసిసి సభ్యులు దోమ్మటి సాంబయ్య, భాస్కర్ యాదవ్, విండో చైర్మన్లు సురేందర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ప్రదీప్ రెడ్డి ,వెంకటేష్, వట్టెం శివకుమార్, దామోదర్, రంజిత్ రెడ్డి, గంజి బాలరాజ్, దేవస్థాన పాలక మండలి సభ్యులు, ఆర్ అండ్ బి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణంలో వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని వినతి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** వర్షాకాలం వస్తునందున పట్టణంలో వర్షపు నీరు నివాలకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ బిసి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ తహసిల్దార్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ చిన్నపాటి వర్షం వచ్చినా బాదేపల్లి పట్టణం లోని నల్లకుంట నీరు అమర్ కృష్ణ లాడ్జీ ముందర నీరు నిలిచి చెరువు ను తలపిస్తుందని అన్నారు. అక్కడ ప్రయాణికుల రాకపోక లకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, నీరు నీలిచిన ప్రతిసారి అధికారులు తూతూ మంత్రంగ మరమ్మతులు చేపట్టి తాత్కాలిక ఉపశమనం కల్పిస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం గురించి ఆలోచించడం లేదని వాపోయారు. కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పెద్దపాటి వర్షాలు ప్రారంభం కాకముందే స్థానిక ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి పునరావసం కల్పించి, నిత్యావసర సరుకులు అందించి ఆదుకోవాలని కోరారు.అదేవిధంగా పట్టణంలోని పెద్ద మోరీలలో పేరుకుపోయిన మట్టి, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పారిశుద్ధ్య కార్యక్రమాల చేపట్టాలని స కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన మండలఅధ్యక్షుడు గొడుగు నర్సిములు, కార్మికవిభాగం, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు కుర్వగడ్డ పల్లి గోపాల్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంగాపూర్ భీమరాజ్, మండల ప్రచార కార్యదర్శి కావాలి రాములు, పట్టణ అధ్యక్షులు శివరాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, చంద్రమౌళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా పరిశోధన నిరంతర ప్రక్రియ

### - తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టా రెడ్డి



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** బీఈడీ లో 2023 విద్యా సంవత్సరం నుండి మారిన సిలబస్ పై విద్యా కళాశాలల అధ్యాపకులకు బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సహకారం చే నిర్వహించిన వర్క్ షాప్ లో ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ నూతన బోధనా పద్ధతులపై ఆవిష్కరణలు జరగాలని విద్యాసంస్థలలో పరిశోధనా సంస్కృతిని పెంపొందించాలని నాణ్యమైన ఉపాధ్యాయ విద్య కోసం అందరూ పాటుపడాలన్నారు. వివిధ విద్యా సందర్భాలకు తగిన పరిశోధన పద్ధతులను ఎన్నుకోవాలన్నారు. విద్యార్థి-ఉపాధ్యాయులను సమర్థవంతంగా మరియు నైతికంగా మార్గ నిర్దేశం చేయడంలో సామర్థ్యాన్ని పెంపొందించాలన్నారు. ఉపకులపతి ప్రొఫెసర్‌జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,విద్యా పరిశోధన కార్యక్రమాలు ఉపాధ్యాయ విద్యను, విద్యా ప్రమాణాలను గణనీయంగా పెంచుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్య వర్క్ షాప్ ద్వారా అధ్యాపకులు పరిశోధన రూపకల్పన, గణాంక సాధనాలు , డేటా విశ్లేషణ మరియు విద్యారచన మొదలగు అంశాలపై విస్తృత అవగాహన పెంపొందించుకొని విద్యా పరిశోధన ద్వారా విద్యాసంస్థలలో బోధనాపరమైన నాణ్యతను పెంపొందించాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు మాట్లాడుతూ ,నూతన జాతీయ విద్యా విధానం పరిశోధనలను చేయడానికి విద్యాసంస్థలలో తోడ్పాటును అందిస్తుందన్నారు. పరిశోధన లో నిజాయితీ ఉండాలని ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని, ప్రస్తుతం టెక్నాలజీ పెరిగినందున ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ఉపయోగించుకొని పరిశోధనలో నాణ్యత పెంచుకోవచ్చని కళాశాల విద్యార్థులను పరిశోధన వైపు మళ్లించాల్సిన బాధ్యత ఉపాధ్యాయ విద్య కళాశాల అధ్యాపకులపై ఉందన్నారు.. కార్యక్రమం లో ఐ క్యూ ఏ సి డైరెక్టర్, డా డి మధుసూదన్ రెడ్డి, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెకర్ డా ఎన్ చంద్రకిరణ్ ,విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ.కరుణాకర్ రెడ్డి, డా ఆంజనేయులు,డా కే విజయలక్ష్మి,డా బషీర్ పాల్గొన్నారు. విద్యా కళాశాల ప్రిన్సిపల్ యూనివర్సిటీ లో బి ఎడ్ కోర్సు ప్రారంభించాలని కోరారు.

# మండల ప్రజలకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిదిలోని కందేన్ పల్లి గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా విస్తారమైన వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని రైతన్నల ఇంట్ల పండుగ వాతావరణం వెల్లివిరియాలని ఎద్దులను అలంకరించి పూజలు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంట్ అడక్ కమిటీ మెంబర్ నారాయణపేట నియోజక వర్గ రాములు యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఖాజా మొహినొద్దీన్ తదితరులు రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులకు రైతు భరోసా ఇచ్చి, రుణమాఫీ చేయాలి.
## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని రైతు భరోసా తక్షణమే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆధ్వర్యంలో మంగళవారం అచ్చంపేట మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని కార్యాలయం సిబ్బంది శంకర్ కి సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేస్తావ్ కాలం గడుపుతున్నారని రైతులందరికీ రైతు రుణమాఫీ చేశామని మని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో ఎక్కడ పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు.వర్షాకాలం ప్రారంభమవుతున్న నేటికీ రైతులకు విత్తనాలు, ఎరువులు, అందుబాటులో లేకుండా ఉన్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నది అన్నారు. బ్యాంకుల ద్వారా రైతన్నకి రుణాలు ఇవ్వాల్సింది పోయి నేటికీ రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వం బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రైతంగ సమస్యలు పరిష్కరించకపోతే ప్రజల్ని రైతులని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గం సైదులు, సిపిఎం సీనియర్ నాయకులు బి రాములు, శివకుమార్, జి.పర్వతాలు, వెంకటయ్య బక్కయ్య రైతులు పర్వతాలు, తిరుపతయ్య, వెంకటమ్మ, రజిత, లక్ష్మి సాగర్, రవి నాయక్,సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా ప్రథమ మహాసభలను విజయవంతం చేయండి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో టియుసిఐ జిల్లా మహాసభలు జూన్ 15 ,16 తేదీలలో జరిగే ప్రథమ మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభలకు గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, ఆటో, రైస్ మిల్, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం రైస్ మిల్ వర్కర్స్, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని, దామరగిద మండల కేంద్రం సంతబజార్‌లో పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా కార్యదర్శి బి, నర్సిములు, జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటీ నర్సిములు మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలనీ కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరు వేలు ఇవ్వాలనీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జాతీయ నాయకుడు రామకృష్ణ, తాయప్ప, మహాదేవ్, ఎల్లప్ప, మధు, రాజు, వెంకటేష్, థామస్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించాలి



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోచేర్పించాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులను కోరడం జరిగింది. అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులబలోపేతానికి ఎంతగానో కృషి చేస్తుందని, విద్యార్థులందరికీ ఉచిత ఏకరూప దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోటుపుస్తకాలు వంటి సౌకర్యాలు కల్పిస్తుందని గ్రామస్తులకు తెలిపారు. బడిఈడుగల పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, రాజవర్ధన్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి: సిపిఎం పార్టీ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని, రైతులందరికీ రుణమాఫీ చేయాలని, వర్షాకాల సీజన్ ముందు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం నాడు ఉప్పునుంతల మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు తెలిపారు. ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులందరికీ రైతుబరోస్త వెంటనే విడుదల చేయాలని, రైతులకు రుణమాఫీ చేయాలని, అందుబాటులో విత్తనాలు ఎరువులు ఉంచాలని అన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో రైతులకు కాలేదన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ధర్నా అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ షఫి ఉల్లా గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కంచ హుస్సేన్, కేసు మల్ల సైదులు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పాఠశాల బడిబాట



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలో అంగన్వాడీ కేంద్రములలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రతి కేంద్రంలోనూ పిల్లలను ఆహ్వానించడం జరిగింది రెండు సంవత్సరాల పిల్లలందరూ అంగన్వాడి కేంద్రంలో ఉండాలని, ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలు ప్రాథమిక పాఠశాలలో ఉండాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్యం పోషణ మరియు విద్య అందుబాటులో ఉంటాయని రెండు సంవత్సరాల పైబడిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరడం జరిగింది .అలాగే గర్భిణీలకు ఆహ్వానం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం ఆహారము గురించి వివరిస్తూ శ్రీమంతాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ బిపాసా, టీచర్లు అంగన్వాడి ఆయాలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎప్పటికీ మతతత్వ రాజకీయ పార్టీ కాదు



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలో బుధవారం రోజు నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి గా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కేంద్రంలో గత 11 సంవత్సరాల లో దేశంలో సాధించినటువంటి అభివృద్ధి గురించి మండల కార్యవర్గ సమావేశం బీజేపీ మండల అధ్యక్షుడు బాలు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రేవల్లి మండల ఇన్చార్జ్ మరియు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.అయన మాట్లాడుతూ భారతదేశం గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక ఆర్థిక సంస్కరణలు చేశారన్నారు. మేకిన్ ఇండియా ద్వారా భారత్ ప్రపంచంలోనే 4 వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడిందని, సామాజిక సంక్షేమాలు, ఆయుష్మాన్ భారత్మ, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలు దేశాన్ని మరో స్థాయిలో ఉంచాయని, డిజిటల్ ఇండియా లొ భాగంగా యూ పి ఐ పేమెంట్ ల ద్వారా పౌరులు ఉన్నచోటి నుండే తమ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించుకుంటున్నారని, ఈ అద్భుతమైనటు వంటి స్వదేశీ విధానంతో దేశాన్ని ప్రపంచంలోనే మేటిగా నిలబెట్టింది అని చెప్పారు.మోడీ ఎన్ని సంస్కరనలు తీసుకొచ్చిన వాటిలో ఏవి కూడా మత ప్రాతిపదికన ఏమి తీసుకురావడం లేదని, ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ వాళ్ళు బీజేపీ ప్రభుత్వం పై చేస్తున్న విష ప్రచారం ఆపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్ ,మేకల కృష్ణ , లింగస్వామి , ప్రధాన కార్యదర్శులు తిరుపతి ,రాము , జమ్ములన్న ,పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.
## సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జులై 9న చేపడుతున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు తెలిపారు. ఈ సమ్మెలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొంటారని తెలియజేస్తూ ఊరుకొండ ,కల్వకుర్తి మండలాల కు సంబంధించిన ఎంఈఓ శంకర్ నాయక్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒక బిఎంఎస్ తప్ప అన్ని ట్రేడ్ యూనియన్లు సమ్మెకు పిలిపిచ్చాయని గత నెల మే 9న చేపట్టిన సమ్మె దేశంలో నెలకొన్న వివిధ కారణాలవల్ల వాయిదా వేసి జూలై 9న సమ్మె చేయాలని కార్మిక సంఘాలన్నీ పిలిపిచ్చాయని అన్నారు, ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు స్కీం వర్కర్లు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ డైలీ వైస్ అసంఘటిత రంగ కార్మికులు పాల్గొంటారని తెలిపారు, ప్రధానంగా కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలన్నారు, అదేవిధంగా వివిధ రంగాల కేంద్ర స్కీములకు బడ్జెట్ తగ్గిస్తున్నట్టుగానే మధ్యాహ్న భోజన పథకానికి కూడా తగ్గించారని 20 సంవత్సరాలకు పైబడి ఈ స్కీం లో పనిచేస్తున్న కార్మికులు ఎప్పటికైనా ప్రభుత్వం తమను గుర్తిస్తుందని ఆశతో పని చేస్తున్నారన్నారు, కార్యక్రమంలో నిర్మల, లక్ష్మి, అన్నపూర్ణ, యాదమ్మ ,సువర్ణ పర్వీన్, నిరంజన్ బి, గోరబి, సాయమ్మ, కృష్ణవేణి, అలివేల ఉన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ కిట్ల పంపిణీ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని లింగసానిపల్లి, తాండ్ర, కురుమిద్ద గ్రామాలలోని గర్భిణీ స్త్రీలకు బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. నియోజవర్గంలోని ప్రతి గర్భిణీ స్త్రీకి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరశురాములు, శేఖర్ రెడ్డి, భీమయ్య ,సత్యం, అజయ్ ,ఉదయ్, శంకర్, బీరయ్య, శ్రీను ,నిరంజన్, శివ లింగారెడ్డి,ఆశ వర్కర్లు, మహిళలు తదితరులు ఉన్నారు.

## పొలాల్లో మద్యం తాగితే 100 కు ఫోన్ చేయండి
## ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల, మేజర్ న్యూస్:** పొలాల్లో మద్యం తాగితే 100కు డయల్ చేయాలని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. బుధవారం పద్మన్న పల్లి గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలంలో కొందరు పోకిరీలు మద్యం తాగి బాటిల్స్ అక్కడే పగలగొట్టి వదిలేసి వెళ్తున్నారని శ్రీకాంత్ రెడ్డి అనే రైతు సమాచారం ఇచ్చారు.పోలీసు సిబ్బందితో కలిసి పొలానికి వెళ్లిన ఎస్సై వ్యవసాయ పొలం పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పద్మన్న పల్లి గ్రామంలో యువకులకు, గ్రామస్తులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పక్కన ఉన్న పంట పొలాల్లో మద్యం తాగి సీసాలు పగలగొట్టడం వల్ల అన్నదాతలకు భూమి దున్నుతున్న సమయంలో ఇబ్బందు కలుగుతుందని అన్నారు. అదేవిధంగా మూగజీవాలకు మద్యం సీసాల ముక్కలు గుచ్చుకొని రక్తస్రావం అవుతున్నాయన్నారు. మూగజీవాలు మరియు రైతులు గాయాల పాలవుతున్నారని దాని వల్ల కలిగే నష్టాలను వివరించారు. బహిరంగ ప్రదేశాలలో గానీ, పంట పొలాల్లో మద్యం తాగితే రైతులు 100 నెంబర్ కు ఫోన్ చేయాలని అట్టివారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లా జడ్జి ని కలిసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లా జడ్జిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రమాకాంత్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ప్రధాన న్యాయమూర్తి డి. రమాకాంత్ కు పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇరువురు కొద్దిసేపు భేటీ అయ్యి జిల్లా స్థితిగతులపై చర్చించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ భేటీ ద్వారా జిల్లా పరిపాలన మరియు న్యాయవ్యవస్థ మధ్య సమన్వయం సహకారంతో జిల్లా ప్రజలకు మరింత మెరుగైన న్యాయ సేవలు అందించేలా కృషి జరగాలని ఈ సందర్భంగా ఇరువురు అభిప్రాయపడ్డారు.

## రైతులకు రుణమాఫీ రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలు చేయాలి



**వంగూరు మేజర్ న్యూస్ :** రైతులకు రుణమాఫీ రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎరువులు విత్తనాలు ఉచితంగా ప్రభుత్వమే అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు చింత ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులందరికీ రుణమాఫీ రైతు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రైతు భరోసా అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. గత రబీ సీజన్ లో కేవలం మూడున్నర ఎకరాల లోపు వారికి బ్యాంకులో డబ్బులు వేయడం జరిగింది. ఆపైన ఉన్న రైతులకు నేటికి కూడా రైతు భరోసా అందక బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని వాపోయారు. రైతులకు రుణమాఫీ 2 లక్షల లోపు మాత్రమే చేసి మిగతా రైతులకు పూర్తిస్థాయిలో మాఫీ చేయకుండా రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నేటికీ కూడా నెరవేరలేదని అన్నారు. ఎరువులు విత్తనాలు ఉచితంగా ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విత్తనాలు ఎరువులను రైతులకు సకాలంలో అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాలస్వామి మండల నాయకులు శివరాములు శ్యామలయ్య బాలింగయ్య లట్టుపల్లి మురళి చెన్నకేశవులు పర్వతాలు బత్తుల కృష్ణయ్య బాలస్వామి రాములు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్కే భవన్‌కు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ బుధవారం బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరుకానున్న నేపథ్యంలో, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు బీఆర్కే భవన్ కు మండల సింగిల్ విండో చైర్మన్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడేమోని నర్సింలు ఆధ్వర్యంలో, మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు అనంతయ్య, శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి,గండు చెన్నయ్య, కృష్ణయ్య, తాహెర్, యాదయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు వెళ్లారు.

## కన్నుల పండుగ గా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం



**మల్దకల్ మేజర్ న్యూస్:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆదిశిలా వాసుడు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఊరేగింపుగా విగ్రహాలను కళ్యాణమండపం లో ఉంచి కళ్యాణాన్ని వేదమంత్రాలతో అనేకమంది భక్తుల మధ్య నిర్వహించారు. ఈ పౌర్ణమి కి ముగ్గురు భక్తులు గద్వాల అక్కల రమాదేవి కుటుంబ సభ్యులు, సింగిల్ విండో చైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి, తిమ్మాపూర్ వాస్తవ్యులు బలిజ నాగరాజు స్వామివారి కళ్యాణం జరిపించారు. అనంతరం దేవాలయం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాజీ కౌన్సిలర్ భీమ్సేన్ రావు, చంద్రశేఖర రావు, రమేష్ ఆచారి,మధుసూదనాచారి రవి తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎద్దుల పరుగు నిర్వహించి తోరణం తెంచే కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఉత్సవ విగ్రహాలతో రథోత్సవాన్ని నిర్వహించారు.

## మారెమ్మ అమ్మ వారి దేవర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండలం పరిధిలోని కొండాపురం గ్రామంలోని గ్రామదేవత మారెమ్మ అవ్వ దేవర సందర్భంగా అమ్మవారిని దేవాలయం లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగినది. ఎమ్మెల్యే కి గ్రామ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...గద్వాల నియోజకవర్గం ప్రజలందరికీ ఏరువాక పున్నమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలోని గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామానికి ఇలాంటి చెడుగాలి సుఖకుండా గ్రామం పై ఎలాంటి నరదృష్టి రాకుండా గ్రామదేవతలు కాపాడడం జరుగుతుంది. గ్రామంలో ప్రతి ఇంట్లో దేవర సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది జరిగినది. గ్రామదేవతలు ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , నాయకులు ఉరుకుందు , శేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, రాజేష్, తిమ్మారెడ్డి శేఖర్ రెడ్డి, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్





**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,సురేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో నూతనంగా రాష్ట్ర మంత్రి బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మక్తల్ లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య. మర్యాద పూర్వకంగా కలిసి నోటు పుస్తకాలు బహుకరించి సన్మానించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, భాస్కర్ యాదవ్, వెంకటస్వామి గౌడ్,ఎల్లప్ప,పులిపాటి వెంకటేష్,డి.ఆర్.శ్రీధర్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సద్దనోముపల్లి గోపాల్,జమ్మిచేడు ఆనంద్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్,పటేల్ శ్రీనివాసులు,బాలకృష్ణ నాయుడు,దడవాయి నర్సింహులు,అయ్యప్ప, సిక్కిల మల్దకల్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటకు అపూర్వ స్పందన : హెచ్ ఎం ఢీ.శేఖర్



**కృష్ణ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం మండలంలోని ముడుమాల్ లో అపూర్వ స్పందన వస్తోందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ తెలిపారు. ఆనంతరం గ్రామలోని అంగన్వాడీ కేంద్రాలను నుంచి ప్రాథమిక పాఠశాలకు వచ్చే విద్యార్థుల వివరాలను సేకరించి వారి తల్లిదండ్రుల ఇండ్లకు వెళ్ళి సర్కార్ బడిలో కల్పించే సౌకర్యాలను వారికి అవగాహన కల్పించారు. అదేవిధంగా నూతన విద్యా సంవత్సరానికి విద్యార్థుల అడ్మిషన్లు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు సర్కార్ బడి అంటు అధైర్య పడవద్దని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ తరగతుల ద్వారా సులభతరంగా విద్యా భోధన అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులపై నమ్మకం పెట్టుకోవాలని మీ పిల్లల బంగారు భవిష్యత్ సాధించే దిశగా భోధన జరుగుతుందన్నారు. పాఠశాల అభివృద్ధి , ఉపాధ్యాయుల పనితీరు పట్ల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్, అంగన్వాడీ టీచర్లు సునీత,కవిత, దౌలత్ బీ, వెంకటేశ్వరమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల స్వీకరణ. తాహసిల్దార్ ఇబ్రహీం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రెవెన్యూ సదస్సులో రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు. బుధవారం కల్వకుర్తి మండల పరిధిలోని సుద్ధ కల్, జిల్లెల్ల గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ ఇబ్రహీం మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు, సుధకల్ లో 53, జిల్లెల్లలో 12 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ వెల్లడించారు, భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు, భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రతిరోజు రెండు గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాఘవేందర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు ఉన్నారు.

# నేడు మున్సిపాలిటీ సాధారణ సమావేశం

## - అక్రమ నిర్మాణాల పై ప్రశ్నిస్తార లేక మౌనం వహిస్తారా..?




**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్** : జడ్చర్ల మున్సిపాలిటీలో గురువారం సాధారణ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఉదయం 11.30 నిమిషాలకు సమావేశం నిర్వహిస్తున్నామని పాలకులు అందరూ సమయానికి రావలసిందిగా కమిషనర్ లక్ష్మారెడ్డి ఎజెండా పత్రాలను అందజేశారు. కాగా ఇంకా ఈ పాలక వర్గానికి దాదాపు పది నెలల గడువు మాత్రమే మిగిలింది. ఇప్పటికే సమయం ముగిసిన మున్సిపాలిటీలలో ఎన్నికలు లేక పోవడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. ఇది ఇలా ఉంటే స్థానిక కౌన్సిలర్లు ఈ సమావేశంలో నైనా పట్టణంలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాల పై అధికారులను నిలదీస్తారా లేక ఎప్పటి లాగే ఉన్న నిధులను అభివృద్ధి కోసం తమ వార్డులకు కేటాయించుకొని వస్తారా అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పట్టణంలోని చర్చి సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనం పై జిల్లా స్థాయి అధికారి విచారణ చేపట్టి నెల రోజులు గడుస్తున్న నివేదిక మాత్రం ఇప్పటి వరకు రాలేదు. అలాగే పట్టణంలోని 4వ వార్డులో గ్రామ పంచాయతీ అనుమతులు ఉన్నాయి అంటూ ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు వెయ్యి గజాలల్లో బిల్డింగ్ నిర్మించగా అధికారులు నోటీసులు ఇచ్చిన కూడా పట్టించుకోకుండా భవనాన్ని ప్రారంభించి యజమాని పై చర్యలు తీసుకొనేందుకు పాలకులు ఏమైనా డిమాండ్ చేస్తారా అనేది వేచి చూడాలి. వర్ష కాలం కావడంతో పట్టణంలోని వెంకటరమణ టాకీస్ ముందర గల ప్రధాన రహదారి పై నీరు నిలుస్తుండడం పై ఏమైనా ప్రత్యామ్నాయ చర్యలు చేపడితే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. ఈ సమావేశంలో అయిన ప్రజా సమస్యలు వస్తాయా లేక మామూలుగానే ముస్తుందా.. అనే అనేక ప్రశ్నలు ప్రజల్లో ఉన్నాయి.

# ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలి




**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గంలోని ముఖ్యంగా గట్టు,కె.టీ.దొడ్డి మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. ఈరోజు బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు నిర్వహించిన తల్లితండ్రుల ప్రదర్శన కార్యక్రమానికి బాసు హనుమంతు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టు మండలంలోని మొత్తం 46 పాఠశాలలు మరియు కేటి దొడ్డి మండలంలోని 36 పాఠశాలలు ఉంటే అందులో ఉపాధ్యాయులు మాత్రం గట్టు మండలంలో 176 పోస్టులు శాంక్షన్ అయితే 142, పని చేస్తున్నారని అన్నారు. మరియు కె.టీ.దొడ్డి మండల్లోని 16 ప్రభుత్వ పాఠశాలలకు 107 శాంక్షన్ అయితే 100 ఉపాధ్యాయులు మాత్రమే భర్తీ చేశారని, అని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మొత్తం కలిపి ఒకరు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా అధికార యంత్రం చర్యలు తీసుకొని ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు,ఆతుకూరి రెహమాన్, నూర్ పాషా, డి.శేఖర్ నాయుడు, గంజిపేట రాజు, కురవ పల్లయ్య,రాజు నాయుడు,ఆంజనేయులు,మద్దిలేటి,శ్రీ రాములు, ఎండి.మాజ్, సామెలు, వెంకటేష్, కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ"ప్రధాన కార్యదర్శికి,ఉపాధ్యక్షునికి సన్మానం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)కార్యవర్గంలో జిల్లా కేంద్రాన్ని చెందిన సంజీవ్ ముదిరాజ్ కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా,మిథున్ రెడ్డికి టీపీసీసీ ఉపాధ్యక్షులుగా కీలక పదవులు వచ్చినందుకు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో,సంజీవ్ ముదిరాజ్,మిథున్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ యువత అధ్యక్షులు నీలకంఠ,ఆనంద్,కొల్లి నరసింహులు,ఎరుకలి రాము తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం : జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రమేష్ కుమార్





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధిస్తామని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజు పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేలా, చక్కని వాతావరణం కల్పించేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలూ లేకుండా ఫర్నిచర్, తరగతి గదుల పరిశుభ్రత సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ నూతన విద్యా సంవత్సరం 2025-26 విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు మెరుగుదలకు పాఠశాలల ప్రారంభం నుంచే చర్యలు తీసుకుంటున్నామని డిఇఓ స్పష్టం చేశారు. అందులో భాగంగానే గత నెలలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులందరికీ రెండు విడతలుగా సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణా తరగతులను పూర్తి చేసినట్లు తెలిపారు. పాఠశాలల ప్రారంభం నాటికి బోధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, మెలకువలు, సబ్జెక్టుల వారిగా వివరించేందుకు ఉపాధ్యాయులకు రెండు దశల్లో శిక్షణా తరగతులు చేపట్టామని తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు జూన్ 6వ తేదీ నుంచి గ్రామాల్లో బడిబాట ద్వారా ప్రచారం జరిగిందని, ఈ వారమంతా ఉపాధ్యాయులు ఆ పనిలో ఉంటారన్నారు. దీంతోపాటు అంగన్వాడీలో చదివిన పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే ప్రక్రియ సాగుతోందని, ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలు, విద్యా బోధన గురించి వివరించి, గత ఏడాది కంటే ఎక్కువ మంది చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు మెరుగైన ఫలితాల సాధన కోసం విద్యా సంవత్సరం ఆరంభం నుంచే సబ్జెక్ట్ టీచర్లకు బాధ్యత అప్పగిస్తామని, పాఠ్యాంశాలు బోధించిన వెంటనే అదనపు స్టడీ అవర్స్ నిర్వహించడం, జరిగిన ప్రతి పాఠంపై పరీక్ష పెట్టడం వంటి ప్రణాళికలను అమలు చేసి పదో తరగతిలో కూడా గత ఏడాది కంటే మెరుగ్గా ఫలితాలు ఉండేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని తెలిపారు. నూతన విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాదిలో విద్యార్థులకు మొత్తం 230 పనిదినాలుగా రాష్ట్ర విద్యాశాఖ ఖరారు చేశారని, పని దినాల్లో ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు కొనసాగుతాయని, ఇక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు నడవనున్నట్లు డిఇఓ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజు కనీసం 90 శాతం విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇక పదో తరగతి విద్యార్థులకు 2026 జనవరి 10లోగా సిలబస్‌ను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 1 నుంచి 9 తరగతుల విద్యార్థులకు సిలబస్‌ను ఫిబ్రవరి 28లోగా పూర్తి చేసి , పాఠశాలల్లో ప్రతి రోజు 5 నిమిషాలు యోగా, ధ్యానం చేయించాలని డిఇఓ రమేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం పదో తరగతి చదివే విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు 2026 మార్చిలో జరగనున్నాయని,ప్రతి రోజు 30 నిమిషాలపాటు విద్యార్థుల చేత చదివించేలా ప్రతి పాఠశాల స్థాయిలో అకాడమిక్ క్యాలెండర్ షెడ్యూల్‌ను రూపొందించి, ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో పాఠశాల స్థాయిలో ఆటల పోటీలు, ఆగస్టు మూడో వారంలో జోనల్ టోర్నమెంట్స్ నిర్వహించి జిల్లా సెలక్షన్స్ పూర్తి చేయాలని, ప్రతి నెలా మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశాలు అమలు చేయాలని, రోజుకు 30 నిమిషాలపాటు పాఠ్యపుస్తకాలు, స్టోరీబుక్స్, దినపత్రికలు, మ్యాగ్జిన్లు వంటి వాటిని విద్యార్థుల చేత చదివించాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# ఎన్టీఆర్ కళాశాలలో రెడ్ క్రాస్ సొసైటీ అవగాహన కార్యక్రమం




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారిచే బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఏ శ్రీరాములు మాట్లాడుతూ ,1920లో ఇండియాలో ప్రారంభమైనప్పటికీ 1863లో జెనీవాలో హెన్రీ డ్యూనాంట్ వ్యక్తిచే ప్రారంభమైన రెడ్ క్రాస్ సొసైటీ శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలను అనుసరిస్తూ మానవ బాధలు ఎక్కడ కనిపించినా నిరోధించడానికి మరియు తగ్గించడానికి ప్రయత్నించే మానవతా సంస్థ రెడ్ క్రాస్ సొసైటీ అంటూ ఒక్కసారి మనం రెడ్ క్రాస్ జెండా పట్టుకుని యుద్ధభూమిలో అడుగుపెడితే తుపాకులు కూడా వాటి దిశను మార్చుకుంటాయి .ఇది రెడ్ క్రాస్ శక్తి. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం దాదాపు మూడు సంవత్సరాలు జరిగింది. ఒక్కసారి రెడ్ క్రాస్ అంబులెన్స్లు యుద్ధ భూమిలోకి ప్రవేశిస్తే రష్యా, ఉక్రెయిన్ బాంబులు వేయడం ఆపివేయాల్సిందే ఒకవేళ తుపాకీ గుళ్ళు గనుక అంబులెన్స్ కు తగిలితే యుద్ధ నేరం క్రింద యు.ఎన్.ఓ ప్రకటిస్తుంది. గాయపడిన క్షతగాత్రులకు చికిత్స చేయడం, రక్తం ఎక్కించడం చేస్తుంది. ఇప్పటివరకు కూడా గొప్ప గొప్ప శాస్త్రజ్ఞులు కూడా రక్తాన్ని ఉత్పత్తి చేసే ప్రక్రియను కనుక్కోలేదు. ఎందుకొరకు రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్తం సేకరించాలంటే ప్రసూతి సమయంలో, రక్తహీనతతో ఉండే వారికి, సర్జరీ చేసేటప్పుడు, ఆకస్మిక ప్రమాదాలు జరిగినప్పుడు, డయాలసిస్ చేసేటప్పుడు, ముఖ్యంగా మూడు నెలల వయసున్న బాబుకి తలసేమియా వ్యాధి వస్తే ఎర్ర రక్త కణాల ఉత్పత్తి ఆగిపోతుంది దీనివల్ల సరఫరా అయ్యే ఆక్సిజన్ శరీర మొత్తానికి మెదడుతో కలుపుకొని ఆగిపోతుంది. హిమోగ్లోబిన్ లెవెల్ సాధారణంగా 12.5 ఉండాలి ఒకవేళ తగ్గింది అంటే మనం బ్రతకలేం అందుకే వారిలో రక్త మార్పిడి జరగాలి మూడు నెలల బాలుడు నుండి అతని ప్రాణం పోయేంతవరకు ప్రతి 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాలి అలా సంవత్సరానికి 18 సార్లు ఇవ్వాలి ఇలా 30 ఏళ్ల వయసు వరకు 480 సార్లు రక్తం ఎక్కించుకున్న తలసేమియా వ్యాధిగ్రస్తులు ఉన్నారు. బ్లడ్ వారియర్స్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ వారు కూడా 1000 మంది తలసేమియా పిల్లలను దత్తత తీసుకున్నారు, ప్రతి మనిషిలో ఎర్ర రక్త కణాల జీవితకాలం 120 రోజులు అలా ప్రతి మూడు నెలలకోసారి రక్తకణాలు చనిపోతాయి కనుక ఇలాంటి పసిపిల్లలను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు రక్తం ఇవ్వడానికి ముందుకు రావాలి అంటూ దీనికై ఆడ మగ తేడా లేదు, కుల మతాల భేదం లేదు, ధనవంతుడు బీదవాడు అనే తేడా లేదు, వయసు మాత్రం 18 నుండి 65 సంవత్సరాల వరకు, 45 గ్రాముల బరువున్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చు. కార్పొరేట్ హాస్పిటల్స్ ఎక్కడ కూడా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయవు కానీ రెడ్ క్రాస్ సొసైటీ వాళ్ళు మాత్రమే చేస్తారు మా దగ్గర 65,000 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసే వాలంటీర్స్ ఉన్నారు. మా దగ్గర ఉన్న తల సేమియా వ్యాధిగ్రస్తుల్లో డిగ్రీ, పీజీ, సాఫ్ట్వేర్లు చేస్తున్న పిల్లలున్నారు. మన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ దేవ్ వర్మ కూడా ప్రతి జిల్లాలో బ్లడ్ బ్యాంకు ఉండాలి ఆ విధంగా మనమంతా విద్యార్థుల్లో, టీచర్స్, ప్రజలను ప్రేరేపించాలి అంటూ మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ డాక్టర్.ఏ. శ్రీరాములు లెక్చరర్ గా, ప్రిన్సిపాల్, జేడి, ఓఎస్డి టు కమిషనర్, ఒరిస్సా సెంట్రల్ యూనివర్సిటీ ఈసి మెంబర్ గా పనిచేసినటువంటి మన ఉమ్మడి జిల్లా పాలమూరు ముద్దుబిడ్డ ప్రస్తుతం రెడ్ క్రాస్ జనరల్ సెక్రటరీగా ఉండడం మాకెంతో సంతోషంగా ఉందంటూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విపత్తు తర్వాత ఎక్కడికి వెళ్లాలో తెలియని వారికి ప్రాణాలను రక్షించే రక్తం అవసరమైన వారికి లేదా మన తరఫున ఎంతో త్యాగం చేసిన తర్వాత మనం సహాయం అవసరమైన రెడ్ క్రాస్ కీలకమైన సేవలను అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ, మధుసూదన్ శర్మ, డాక్టర్ శ్రీదేవి, అనిత, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## భూ భారతి సదస్సులు భూ సమస్యల పరిష్కారానికి ఉపయోగకరమని,ప్రజలు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొనారు. ఈ సందర్భంగా రైతుల భూ సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్,వాటి పరిష్కారానికి తగిన సూచనలు చేశారు.అధికారులు దరఖాస్తుల స్వీకరణ విధానం,అందజేస్తున్న రశీదుల పరంగా ఏవైనా లోపాలున్నాయా అన్న విషయాలను సమీక్షించారు.ఏ సమస్యలపై ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయన్న అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు.దరఖాస్తు ఫారాల్లో ఏవీ ఖాళీగా ఉండకూడదని,ప్రతి కాలమూ పూర్తి సమాచారంతో పూరించాలని అన్నారు. దరఖాస్తుదారుడి పూర్తి ఆన్‌లైన్ దరఖాస్తును పరిశీలించి,ఎంట్రీ ప్రక్రియ ఎలా జరుగుతోందో చూశారు.అధికారులను రోజూ అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి,అప్డేట్ చేయాలని అన్నారు.జూన్ 3 నుండి 20 వరకు జిల్లాలో భూ భారతి కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారని చెప్పారు.రైతులు తమ భూ సమస్యల వివరాలతో సంబంధిత ఫారాలను నింపి సమర్పించాలని సూచించారు.భూమి సంబంధిత సమస్యల పరిష్కారంలో ఏ దశలోనైనా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని,ఫారాల స్వీకరణ నుండి ఆన్‌లైన్ నమోదు వరకు ప్రతి ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ భారతి సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ అలివేలు,తహసీల్దార్ ప్రభాకర్, రెవిన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ లక్ష్యం: ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం పలువురికి రైతు బీమా చెక్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జియంఆర్ ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్, డైరెక్టర్ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### శ్రీశ్రీ మర్రెమ్మ అవ్వ ఏరువాక పూర్ణమి మహోత్సవంలో పాల్గొన్న

#### జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత



**గద్వాల మేజర్ న్యూస్ :** నియోజకవర్గం కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో శ్రీశ్రీ మర్రెమ్మ అవ్వ మరియు ఏరువాక పూర్ణమి మహోత్సవంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత.. హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్థులు సరిత కు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత మాట్లాడుతూ.. గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులు సిరి సంపదలతో సంతోషంగా ఉండాలని,ఈ ఏడాది అనుకూలమైన వర్షాలు కురిసి,పంటలు సుభిక్షంగా పండాలని సరిత ఆకాంక్షించారు. కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, కొండాపురం మహానంది రెడ్డి,పాతపాలెం ఆనంద్ గౌడ్,పద్మరెడ్డి, పటేల్ శ్రీనివాసులు, పెదొడ్డి రామకృష్ణ,సి.నరేష్, స్వామి, వెంకట్రాములు,నరం రంగారెడ్డి,అయ్యప్ప,మల్లికార్జున్,రమేష్,రవి,ఎం.పద్మరెడ్డి పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ వి, గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లకు వనపర్తి సీఐ, కృష్ణయ్య, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్ వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ. . రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామని ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలను నడపడం, నిర్లక్ష్యంగా రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలను నిలిపివేసి, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. డ్రైవర్ సీటు వెనక భాగంలో డ్రైవర్ పేరు, ఫోన్ నెంబరును ప్రయాణికులకు కనిపించే విధంగా కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పట్టణంలో కొన్ని రోజులుగా జరుగుతున్నా దొంగతనాల విషయంలో కూడా డ్రైవర్ల అప్రమత్తంగా అనుమానం ఉన్న వ్యక్తులపై కూడా ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేసారు.ఆటోలను అతివేగంగా నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండేలా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామని ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో . వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది , ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

### - మండలానికి 419 మంది ఇళ్ల పట్టాలు పంపిణీ - ఎమ్మెల్యే మెగా రెడ్డి




**గోపాలపేట మేజర్ న్యూస్ :** రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడుపాటు అందించాలని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి తెలిపారు బుధవారం మండల కేంద్రంలో ని రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు మండలంలో 419 మందికి లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సర్పంచి ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడే వ్యక్తులను గెలిపించాలని అప్పుడే అభివృద్ధి కుంటు పడకుండా జరుగుతుందని అన్నారు ఇతరులకు ఓటు వేస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని వాళ్లు గెలిచిన మూడేళ్ల వరకు నేనే ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని వారు గెలవడం ద్వారా ఒరిగేది ఏమీ లేదని గుర్తు చేశారు ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరిందని ఒకేరోజు 19 13 ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేశామని ఇల్లు లేని నీరు పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అని తెలిపారు గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో నిరుపేదలు దగాపడ్డారని అన్నారు పదేళ్ల పాలనలో సంవత్సరానికి ఒక గ్రామానికి ఐదు ఇళ్ల చొప్పున ఇచ్చుకుంటూ పోయిన నేటికీ గ్రామాల్లో ఇంతమంది ఇల్లు లేని లబ్ధిదారులు ఉండేవారు కాదని పేర్కొన్నారు ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తదితర పనులు చేసి పెడతామని ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా తనకి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని ఎమ్మెల్యే గ్రామాల ప్రజలకు సూచించారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే వివరించారు ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షలు వరకు పెంచామని మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ సన్నవడ్ల పండించే రైతుకు 500 బోనస్ రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు ఆదర్శ పాఠశాలలు వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గోవిందు నాయక్ ఎంపీడీవో శంకర్ నాయక్ తాసిల్దార్ పాండు నాయక్ హౌసింగ్ డిఇ నాయకులు సతీష్ శిలా రెడ్డి కొంకి వెంకటేష్ శివన్న తదితరులున్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలు తక్షణమే విడుదల చేయాలి



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు తక్షణమే విడుదల చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బంకి వెంకటయ్య కి దళిత సంఘాలు,ఎమ్మార్పీఎస్. పులే అంబేద్కర్ జాతర .కెవిపిఎస్. మాల మహానాడు ఎరుకల సంఘం ప్రతినిధులు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పులే అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ గూటం విజయ్ మాట్లాడుతూ ఈ జిల్లాలలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని దళితవాడలో వీధి దీపాలు వర్షాకాలం సీజన్లో దళితవాడలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని గతంలో ఎస్సీ కార్పొరేషన్ లో పెండింగ్లో ఉన్న లోన్లు ఇవ్వాలని సొసైటీలో సభ్యుడిగా సభ్యత్వం దళితులకు అవకాశం కల్పించాలని గూటం విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలలో ఇంకా కుల వివక్షత అంటరానితనం రూపుమాపడానికి ప్రతినెల పౌర హక్కుల దినం నిర్వహించాలని 12:35 జి ఓ ప్రకారం ప్రతి దళితవాడకు రెండు ఎకరాల స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ప్రభుత్వం జీవోలు చెబుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిన్ కుంట లేజర్ పార్కును ప్రభుత్వం ఉపయోగంలోకి తీసుకురావాలని దళితులకు ఉపాధి కల్పించాలని దళిత నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వాలని లేదర్ పార్క్ స్థలాన్ని కొంతమంది కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని దీనికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బంకి వెంకటయ్య స్పందించి దళితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ. పూలే అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శివ ప్రసాద్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, మాలమనాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి చిన్న వెంకటేష్, ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరాకుల శ్రీనివాస్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నవంబర్ లోగా ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం పూర్తయేలా పనుల్లో వేగం పెంచాలని పంచాయతీరాజ్ ఇంజనీర్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు., స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ పంపు స్థల సేకరణ, పోలీస్ పేరెడ్ మైదాన నిర్మాణ పనులను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, %౹ూ% రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పనులు,రోజువారి పనులను అంచనా వేస్తూ భవన నిర్మాణ కార్మికులను అధిక సంఖ్యలో నియమించుకొని పనుల్లో వేగం పెంచి నవంబర్ లోగా పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు జరిపించాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిధులకు ఎలాంటి కొరత లేదని భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు. 5 కోట్ల రూపాయలతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. భవన నిర్మాణం పనులు నాణ్యతతో చేపట్టాలని, నిర్ణీత గడువులోగా నిర్మాణం పనులు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు . ఒక ఎకరా స్థలంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. సర్వేనెంబర్ 29 లో 15 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న పోలీస్ పేరెడ్ గ్రౌండ్ పనులను కలెక్టర్ పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ పేరెడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్న స్టేజి తదితర నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ పంపు ఏర్పాట్లకు కావలసిన స్థల పరిశీలనను స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పి డిఆర్డిఏ చిన్న ఓబులేసుతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ వెంట డి ఆర్ డి ఏ శాఖ, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## కలెక్టరేట్ రివ్యూ లో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ కమిటీ మెంబర్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ భదావత్ సంతోష్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఏర్పాటు చేసిన అన్ని శాఖలకు సంబంధించిన రివ్యూ మీటింగ్ లో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ %d% విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసుల పురోగతిపై చర్చించినట్లు తెలిపారు, ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ లకు అందిస్తున్న పథకాలు వారికి సక్రమంగా అందించాలన్నారు, ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించి రిజర్వేషన్ అమలు చేయాలని కమిషన్ కు సూచనలు చేశారు. అనంతరం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ,సభ్యులను కలెక్టర్ భదావత్ సంతోష్ ను కలెక్టర్ ఛాంబర్ లో పూల బుక్కే అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు భాస్కర్, చంద్రకాంత్, సురేష్, మహేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

### పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి




**చారకొండ: మేజర్ న్యూస్ :** పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండలంలోని పంచాయతీ కార్యదర్శులు బుధవారం చారకొండ మండల ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గత 18 నెలలుగా పంచాయతీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని అన్నారు. పంచాయతీలో తమ డబ్బులతో పనులు చేయించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీ నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ డీజిల్ భారమై ఇబ్బందులు పడుతున్నమని ఎంపిఓకు సంబంధిత ట్రాక్టర్ కీ లను అప్పగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గణేష్, రవిశంకర్, సురేందర్ రెడ్డి, వినోద్, మల్లేష్, శ్రీను, తదితరులు ఉన్నారు.

## బిజ్వారంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి -వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతులు -గ్రామాల్లో ఎద్దుల ఊరేగింపు



**మల్దకల్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం రైతులు ఉత్సాహంగా ఘనంగా ఏరువాక పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ ఇళ్లకు మామిడి తోరణాలు కట్టి, వ్యవసాయ పనిముట్లకు పూజలు నిర్వహించారు. పశువులకు స్నానాలు చేయించి, పోటాపోటీగా ముస్తాబ్ చేశారు. ఎద్దులకు కారింగులు, కొడిగుడ్లు గొట్టంతో తాపించారు. భక్ష్యాలను ఎద్దులకు తినిపించి బసవేశ్వరుడి స్వరూపమైన కాడెద్దులకు పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు వైయస్సార్ చౌరస్తా, బొడ్రాయి, నుంచి ఆంజనేయస్వామి ఆలయ వరకు పురవీధుల గుండా ఊరేగించి ఏరువాక తాడును తెంచారు.

## మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన జిల్లా అదనపు కలెక్టర్



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరిని ఆయన నివాసంలో బుధవారం నారాయణపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు ముఖ్యమా కార్పొరేటర్ల లాభాలు సిపిఎం జిల్లా సభ్యులు ఉప్పేరు నరసింహ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వైయస్సార్ చౌరస్తాలో ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి ప్రజల ప్రాణాల ముఖ్యమా లేకపోతే కార్పొరేటర్ల లాభాలు ముఖ్యమో తేల్చుకోవాలని అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ అన్నారు జిల్లా కమిటీ పిలుపు మేరకు ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ ప్రభుత్వానికైనా ప్రజల ప్రాణాలు పర్యావరణ పరిరక్షణ ముఖ్యమని కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి పర్యావరణ పరిరక్షణకు తిలోదకాలు ఇచ్చి జీవావరణ వ్యవస్థను ధ్వంసం చేయడానికి రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు నిరంకుశంగా ముందుకు వెళుతున్నదని విమర్శించారు. ప్రైవేటు సైన్యం ద్వారా రైతులపై ప్రజలపై దాడి చేసిన కంపెనీ యాజమాన్యాన్నీ వదిలేసి, రైతులపై అక్రమ కేసులు బనాయించి వారిని జైల్లో పెట్టారని విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు కంపెనీ యాజమాన్యానికి వత్తాసుగా మాట్లాడడం దుర్మార్గమని అన్నారు.రైతులకు కార్పొరేట్ శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటాన్ని కులాల కుంపటిగా మార్చి రాజకీయ లబ్ధి పొందే ఆర్ కృష్ణయ్య నీచ బుద్ధిని బీసీ సమాజం ఒప్పుకోదని అన్నారు.ప్రజాస్వామ్యానికి ప్రజల హక్కులకు భంగం వాటిల్లినప్పుడు రాజకీయ పార్టీలు సామాజిక ప్రజా సంఘాలు ముందుకు రావడం సహజమని కానీ ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తూ, రైతులను పరామర్శించి ధైర్యం చెప్పడానికి వెళుతున్న స్థానిక రాజకీయ పార్టీలను సామాజిక ప్రజాసంఘాలను నిర్బంధంలోకి తీసుకోవడం అన్యాయమన్నారు. నిర్బంధాల ద్వారా ప్రజా పోరాటాలను ఆపలేరని,తక్షణమే ఇథనాల్ పరిశ్రమకు ఇచ్చిన అనుమతులు రద్దుచేసి,కంపెనీ యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, రాజోలి ఎస్సై పై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అరెస్టు చేసిన రైతులను విడుదల చేయాలని ధన్వాడ గ్రామంలోకి రాజకీయ పార్టీలు సామాజిక ప్రజాసంఘాలకు పరామర్శించడానికి అనుమతి ఇవ్వాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మేకల నరసింహులు మోష వినయ్ ఆంజనేయులు దేవదాస్ ప్రవీణ్ తిమ్మప్ప గోవిందు పాల్గొన్నారు.

## తాటికుంటలో అమ్మ మాట అంగన్వాడి బాట



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో 1,2,3 అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగనవాడి టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిడబ్ల్యుఓ సునంద హాజరయ్యారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ,,, మూడేండ్లకు పైబడిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. గోడలపై రంగురంగుల అందమైన చిత్రాలు ఆకట్టుకునే ఆట బొమ్మలతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్లేస్కూళ్లను తలపిస్తున్నాయి. చిన్నారులకు పౌష్టికాహారంతోపాటు ఆటాపాటలతో చదువు కూడా అందుతున్నది. ప్రైవేటు, కార్పొరేట్ ప్లేస్కూళ్లలో నర్సరీ, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు కల్పించే సౌకర్యాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ సమకూర్చుతున్నది. దీంతో చిన్నారులు ఆడుతూపాడుతూ చదువుకుంటున్నారు గ్రామ ప్రజలు టీచర్లకు సహకరించి ప్రతి ఒక్కరు మీ పిల్లలను అంగన్వాడి స్కూల్ లోకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి, అంగన్వాడి టీచర్స్ మంజుల, లక్ష్మీ నారాయణమ్మ, అనంత, ఆయా అరిఫా లైఫ్ చేంజ్ ఫౌండేషన్ పరిషరాముడు, స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు, టీచర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమి ఎద్దుల ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన

### - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని 8వ వార్డ్ మాజీ కౌన్సిలర్ జయమ్మ కోటేష్ మరియు 23వ వార్డ్ మాజీ కౌన్సిలర్ కబీర్ దాస్ అనిత డిటిడిసి నర్సింహులు అధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని ఎద్దుల ఊరేగింపు కార్యక్రమాన్నికి ముఖ్య అతిధులుగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. హాజరై బసవన్న లకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని రైతులు సంబరాలు చేసుకోవడం సంతోషంగా ఉందని, అదేవిధంగా ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడి పంటలు అధిక మొత్తంలో లాభాలు రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు భాస్కర్ యాదవ్, ఎల్లప్ప, మహేష్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,పులిపాటి వెంకటేష్,ఆనంద్ ,రంజిత్,అరగిద్ద బాలకృష్ణ నాయుడు,జనార్ధన్,జయకృష్ణ,కౌసర్ బేగ్,దదవాయి నర్సింహులు,సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతం పెంచేలా కృషి చేయాలి- డీఈఓ ప్రవీణ్ కుమార్

**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** 2025 -26 విద్యా సంవత్సరము నేటి నుండి ప్రారంభం కానుంది. నేటి నుండి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పున ప్రారంభమవుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలి అన్నారు .విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలి అన్నారు .జూన్ మాసము నుండే డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేరిపించేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు కావలసిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశామన్నారు.ఉత్తమ ఫలితాలకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామన్నారు.గతసంవత్సరం నుండి పనిచేస్తున్న స్కావెంజర్స్ కూడా విధులు నిర్వహిస్తారని తెలిపారు.ఉపాధ్యాయులు పాఠశాల ప్రారంభ మొదటి రోజు నుండే వార్షిక ప్రణాళికను అమలుపరచాలి అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన అందరూ విధిగా పాటించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి అన్నారు. ఎం ఈ ఓ లు ,ప్రధానోపాధ్యాయులు,ఎస్ ఎం సి లు సమిష్టిగా కృషి చేసి ప్రభుత్వ పాఠశాల పై తల్లిదండ్రులకు నమ్మకం కలుగజేయాలన్నారు.విధులలో నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఉపాధ్యాయులను హెచ్చరించారు.

## నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు : కల్వకుర్తి ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి



**చారకొండ: మేజర్న్యూస్:** నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి అన్నారు. మండలంలోని కమల్ పూర్, గోకారం, చారకొండ గ్రామాలలో ఎక్సైంజ్ శాఖ, ఎన్ ఫోర్స్ మెంట్ బృందాలు బుధవారం నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో దాడుల్లో 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. చారకొండ మండల కేంద్రంలో గీతాకార్మిక లైసెన్స్ కలిగిన కొందరు గీతాకార్మికులు సారా తయారీ చేస్తున్నట్లు సమాచారం ఉందని, వారిని త్వరలో పట్టుకోని వారి లైసెన్స్ రద్దు చేసి, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడుల్లో ఎన్ఫోర్స్ మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ఐ నాగరాజు, సిబ్బంది దూద్యా, మహేష్, జనార్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఔనత్యం చాటుకున్న గున్ముక్ల గౌడ సంఘం నేతలు..



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం లోని గున్ముక్ల గ్రామంలో స్వయంభూ శ్రీ కడపరాయ స్వామి క్షేత్రంలో శివాలయ పునఃనిర్మాణ భాగంలో గౌడ సంఘం నేతలు మూడు లక్షల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలయ్య గౌడ్, నర్సింహ్ రెడ్డి, సుతారి నర్సిములు, తిమ్మయ్య, గౌడ సంఘం అధ్యక్షులు గణేష్ గౌడ్, ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, రాజేందర్ గౌడ్, నాగేశ్వర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, నాగరాజు గౌడ్, కాశీమన్న గౌడ్, నర్సిములు, బాబు, గోపాల్ గౌడ్, రఘు గౌడ్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నియమింపబడ్డ మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరిని ఆయన నివాసంలో బుధవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్నారులను అంగన్వాడీలో చేర్పించండి. అంగన్వాడి టీచర్ అలివేలు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** చిన్నారులను అంగన్వాడీలో చేర్పించండని అంగన్వాడి టీచర్ అలివేలు అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణ ంలోని సుభాష్ నగర్ అంగ న్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు, ఆటపాటలతో అంగన్వాడీలో చిన్నారులకు విద్యను అందిస్తున్నట్లు అంగన్వాడి టీచర్ అలివేలు తెలిపారు, ప్రతి ఒక్కరు చిన్నారులను అంగన్వాడీల్లో తప్పక చేర్పించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సుజనమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు..



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎద్దులను అందంగా ముస్తాబు చేసి, ఏరువాక తాడు పోటీల్లో పాల్గొన్నారు. ఏరువాక పౌర్ణమితో వ్యవసాయ క్షేత్రాల్లో పనులు ప్రారంభం అవుతాయని, రైతన్నలకు లాభాలు చేకూర్చాలని ఆశిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నేతలు డాక్టర్ శ్రీరామ్, కట్టా సురేష్ గుప్తా, కోళ్ళ వెంకటేష్, కావలి శ్రీహరి, కావలి ఆంజనేయులు, కావలి తాయప్ప, మామిళ్ల కిష్టప్ప, తిరుపతి నర్సిములు, మామిళ్ల బుగ్గప్ప,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు
## మండల వ్యవసాయ శాఖ అధికారి తనుజరాజ్



**చారకొండ మేజర్న్యూస్:** మండలంలో ఫర్టిలైజర్ డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి తనుజరాజ్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంతో పాటు జూపల్లి వివిధ ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి తనుజరాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి తనుజరాజ్ మాట్లాడుతూ వానకాలం ప్రారంభం కావడంతో రైతులకు నాణ్యతమైన విత్తనాలు విక్రయించాలని నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు వారికి రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. దుకాణాల్లో ఉన్న విత్తనాలు, ఎరువులు స్టాక్ రిజిస్టర్ లోని నోటీస్ బోర్డులో నమోదు చేయాలని అన్నారు. గ్రామాల్లో ఎవరన్నా నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. వారి వెంట ఫర్టిలైజర్ డీలర్లలుఉన్నారు.

## ఏరువాక పౌర్ణమిలో తోరణం తెచ్చి విజేతగా గెలుపొందిన తోక సాంబశివుడు ఎద్దులు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన తోరణం తెంచు పోటీల్లో పలు ఎద్దుల (జట్లు) పోటీపడగా గ్రామానికి చెందిన తోకని సాంబశివుడు జట్టు తోరణాన్ని తెంచి విజేతగా నిలిచాయి. గెలుపొందిన ఎద్దుల (జట్టు) ను పెద్దఎత్తున డప్పు,డోళ్ల దరువుల మధ్య ఊరేగింపు చేశారు. అలాగే ఏరువాక పండుగ సందర్భంగా మహిళలు బొడ్డెమ్మ ఆటా పాటలతో అడుగులు వేసి సంబరాలు చేసుకున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పట్టు. ఇంజనీరింగ్ కాలేజీలో సీటు కొట్టు.



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు అధ్యాపకులు వినూత్నమైన పద్ధతులలో అడ్మిషన్ల కోసం ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. రంగాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ, ఆ గ్రామంలోని విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ లో ఆన్లైన్ ద్వారా అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు వెంటనే సంతోషంగా ఎగ్జామ్స్ ప్యాడ్స్ ను అడ్మిషన్స్ పొందిన విద్యార్థులకు బహుమతిగా ఇస్తూ ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించడం జరిగింది. ఎగ్జామ్స్ ప్యాడ్స్ తీసుకున్న విద్యార్థులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది అని అడ్మిషన్ డ్రైవ్ చేపట్టిన కళాశాల అధ్యాపకులు చెప్పడం జరిగింది. మా కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు మా ప్రిన్సిపాల్ గారు సొంత ఖర్చులతో ఎగ్జామ్స్ ప్యాడ్స్ ను బహూకరించడం జరిగిందని పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కృష్ణయ్య తెలియజేశారు. మాకళాశాల అన్ని రకాల క్లాస్ రూమ్స్, మంచి వసతులతో కూడుకొని ఉన్నదని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన తరగతి గదులతో, విద్యార్థులు మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి ఎదగడానికి ఆటలు ఆడుకోవడానికి విశాలమైన చక్కటి క్రీడమైదానంతో ఉన్నదని, కళాశాలకు అలంకారణంగా నిలిచిన పూలమొక్కలు, మంచి చెట్ల మధ్యన కళాశాల నిర్మితమై ఉన్నదని. ఎలాంటి డిస్టర్బెన్స్ లేకుండా మంచి సౌకర్యాలతో కళాశాల ఉందని తెలుపుతూ,అన్ని సబ్జె క్టుల లెక్చరర్స్ ఉన్నారని, ప్రైవేటు కళాశాల కు దీటుగా నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని, ప్రవేటు కళాశాల ఆలోచనలు పెట్టుకోకుండా, మన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిష న్స్ పొందవలసిందిగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. మా కళాశాలలో చేరిన విద్యార్థులకు, సబ్జెక్ట్ బోధనతోపాటు, అన్ని రకాల పోటీ పరీక్షలకు విద్యార్థు లను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలియజేశారు.మా ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు జేఈఈ, మెయిన్స్, నీట్ పరీక్షలకు విద్యార్థులను ఈ సంవత్సరం నుండి ఇంకా బలోపిద్దాం చేసి తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. మా ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలలో చేరడానికి ఎలాంటి ర్యాంకు వచ్చిన, ఇంజనీరింగ్ కళాశాల కేటాయించిన పది శాతం కోటాలో ఇంజ నీరింగ్ కళాశాలలో ప్రవేశం పొందడానికి అవకాశం ఉంటుందని విద్యార్థినిలకు తెలియజేశారు. ఈ సంవత్సరం కూడా మా కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మాకు గర్వకారంగా ఉండడం జరిగిందని తెలిపారు. అలా చాలామంది విద్యార్థులు ఇంజనీరింగ్ కాలేజీలో చేరి చదువు చదివి పూర్తి చేశారని వివరించారు. ముఖ్యంగా అమ్మాయిలు ఎవరు కూడా చదువు మధ్యలో ఆపి వేయకూడదని, పై చదువులు చదవాలని, మీకు అందుబాటులో ఉన్న మా ఇంటర్మీడియట్ కళాశాలలో చేరాలని అన్ని రకాల వసతులతో మా కళాశాల నడుస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తెలియజేశా రు. ఏ విద్యార్థిని కూడా, ఏ ఒక్కరు కూడా నిర్లక్ష్యంతో అజాగ్రత్తగా, అశ్రద్ధగా, చదువు పట్ల బాధ్యతారహితంగా ఉండరాదని, ఉన్నతమైన లక్ష్యం కోసం లక్ష్యాన్ని ఏర్పరచుకొని భవిష్యత్ నిర్మాణం కోసం మా కళాశాల చేరాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. మా కళాశాలలో చదివిన విద్యార్థులకు ప్రభుత్వం నుండి రెండు సంవత్సరాల కు కలిపి పదిల రూపాయలు స్కాలర్షిప్ వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సి కృష్ణయ్య , జ్ఞానేశ్వర్ రెడ్డి, రవీందర్, ఎండి జాకీర్ హుస్సేన్, ఈశ్వర్ పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం లక్ష్యసిద్ధికి కృషి చేయాలి

## - మండల విద్యాశాఖాధికారి బషీర్అహ్మద్





**లింగాల,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వ లక్ష్యం సిద్ధించేలా కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన లింగాలలో పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, పౌష్టికరమైన భోజనం కూడా అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాల గురించి గ్రామాల్లో ప్రతి గడపకు తెలియచేసి పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ కు దోహద పడాలని అన్నారు. వంట ఏజెన్సీలు నిబంధనలను పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ కొండయ్య, జడ్పిహెచ్ఎస్ అంబటిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నిరంజన్, మధ్యాహ్నం భోజనం మండల ఇన్చార్జి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు



**వంగూర్ మేజర్ న్యూస్ :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్య లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బండపల్లి బాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి మండల విద్యాధికారి మురళీ మనోహర చారికి సమస్యతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 27 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వంట వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. సంవత్సరాల తరబడి పోరాటాలు చేసినా 1000 రూపాయల నుండి 2000 పెంచి చేతులు దులుపుకున్నయని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను అందజేయాలని కనీస వేతనం పదివేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం సరుకులను సరఫరా చేస్తున్నట్లుగా మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేయాలని గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందజేయాలని కోరారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం సామాజిక భద్రత కల్పించాలని సంవత్సరానికి రెండు జతల బట్టలు అందజేయాలని వారు ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా చేపడుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల కార్యదర్శి తిరుపతయ్య యాదమ్మ కలమ్మ అలివేల లక్ష్మమ్మ పద్మమ్మ బాలేశ్వరమ్మ రమణమ్మ అలేఖ్య పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : మండల కాంగ్రెస్ నాయకులు



**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుందని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం అడ్డాకుల మండల పరిధిలోని పెద్ద మునగాల్ చెడ్, మండల కేంద్రంలో లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో అధికారులతో పాటు పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందని ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని నిరుపేదలకు మహిళా సంఘాల నుంచి రూ.లక్ష రుణం ఇస్తున్నట్లు నాయకులు అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురాములు, వేగనాద్ దశరథ్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి
### - ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమం చేపట్టిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం అడ్డాకుల మండల పరిధిలోని రాచాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రో" జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన సౌకర్యాలతో పాటు అర్హత, అనుభవం కలిగిన టీచర్లున్నారని, విద్యార్థులు చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసిందని, ఇప్పటికే అన్ని స్కూళ్లకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ భద్రత పై నిరంతరం నిఘా ఉంచాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఈ.వి.యం స్ట్రాంగ్ రూమ్ భద్రత పై నిరంతరం నిఘా పెట్టాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ.వి.యం స్ట్రాంగ్ రూమ్ నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం వనపర్తి పట్టణం ఆర్డీవో కార్యాలయ ఆవరణంలోని ఈ.వి.యం భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్, పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన స్ట్రాంగ్ రూమ్ భద్రతలో ఎంత మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు, హాజరు పట్టికను కలెక్టర్ పరిశీలించారు. ఈ.వి.ఎం స్ట్రాంగ్ రూమ్ పై సీసీ కెమెరాలతో నిరంతరం పోలీస్ నిఘా ఉంచాలన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసేలా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ మదన్‌మోహన్, డిప్యూటీ తహసిల్దార్ నాగేందర్, కాంగ్రెస్, బీజేపీ, బీ.అర్.ఎస్, సీపీఎం రాజకీయ పార్టీల ప్రతినిధులు వేణా చారి, కుమారస్వామి, జమీల్, పరమేశ్వర చారి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
### - లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ధ్రువపత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమ కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోనే ఎన్నో అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో కాలప్ప, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వైవిధ్యాసాగర్ గౌడ్, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు సం గా నో ని పల్లి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్ ,జగన్ గౌడ్, గౌస్, రాము నాయక్, రవి నాయక్ ,విటల్ నాయక్ , రఘునాథ్, తిరుమలంపల్లి మాజీ ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రవి యాదవ్, నాగరాజ్, విక్రమ్ గౌడ్, కళ్యాణ్ నగర్ తండా రవికుమార్, మనోజ్, కమ్మరి నరేష్, మడుగు వెంకటయ్య, వెంకటేశ్ యాదవ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేత : ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

### - సొంత ఇంట్లో ఉండాలి, బిసన్న బియ్యం తినాలి
### - నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను బుధవారం ఉదయం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తుందని అన్నారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 503 ఇండ్లు మంజూరు కాగా అందులో 360 ఇండ్ల లబ్ధిదారులను ఇక చేసి మంజూరు పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు మిగతా ఇండ్లను కూడా అర్హులైన వారికి ఇవ్వడం జరుగుతుందని అవసరం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లా కేంద్రంగా ఉన్న నాగర్ కర్నూల్ పట్టణం ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉంటుందని అనుకున్నంత మేర అభివృద్ధి జరగలేదని ప్రస్తుతం పట్టణ అభివృద్ధి కోసం ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలో తాము ఎంతో చేశామని గత పాలకులు గొప్పలు చెప్పుకున్నారని రోడ్లు తవ్వడం , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అసంపూర్తిగా వదిలివేయడం జరిగిందని వాటిని పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు ఎమ్మెల్యే వెల్లడించారు. గత పాలకులు నాగర్ కర్నూల్ పట్టణంలో రోడ్లలో తవ్వి కొత్తగా రోడ్లు వేస్తున్నామని చెప్పారని ఇలాంటి ఎస్టిమేషన్ లేకుండా పది పదిహేను కిలోమీటర్ల వరకు రోడ్లను తవ్వి వదిలేయడంతో ఆ పనులు చేసిన కాంట్రాక్టర్లు బిల్లు లేక ఇబ్బంది పడ్డారని తన హయాంలో పాత బకాయిలు తీర్చడంతో పాటు రోడ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు 30 కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సంప్ హౌస్ ఏర్పాటు చేయలేదని దానికోసం 25 కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం ఏర్పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం పథకాలు రూపొందించామని అన్నారు. పట్టణంలో కళాభవన్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు ఇతర కార్యక్రమాలు చేపట్టనున్నమన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మార్కెట్ చైర్మన్ రమణ రావు మాట్లాడుతూ పేద ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని అయితే కొందరు పనికట్టుకుని చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. నాగర్కర్నూల్ హౌసింగ్ డిఈ మున్సిపల్ కమిషనర్లు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిబంధనలను లబ్ధిదారులకు తెలిపారు. కార్యక్రమంలో దళిత నేత వి నిరంజన్, పలువురు మాజీ కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంత్రి వాకిటికి ఘన సన్మానం



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్ నారాయణ పేట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బి. వెంకటయ్య ముదిరాజ్ ఉద్యోగ సంఘం నాయకులు పోలే మాని గోవిందు, జూల్ వెంకటేష్, ముదిరాజుల అడ్వకేట్ పి.పి. ఆకుల బాలప్ప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, సింగల్ విండో డైరెక్టర్ సంకలపురం మల్లేష్, ఆర్టీవో డైరెక్టర్ పోషల్ రాజేష్ ,సంఘ సేవకులు డాక్టర్ కాకర్ల భీమయ్య, ముదిరాజ్ యూత్ అధ్యక్షులు ఏ. రాము ,యువ నాయకులు కొనం గేరి జనర్ధన్ కార్తీక్, లెక్చరర్ గోపాలకృష్ణ, బి.కె.యస్ నాయకులు ఆకుల వెంకటప్ప బుధవారం మక్తల్‌లో మంత్రి డాక్టరు వాకిటి శ్రీహరినీ శాలువాలు కప్పి మొక్కలను ఇచ్చి సన్మానం చేసు శుభాకాంక్షలు తెలిపాము. బి.సి.నాయకులైన మీకు మంత్రి పదవి రావడంతో నారాయణపేట జిల్లాలో ముదిరాజులకు బి.సి.లకు ఎంతో ఉత్సవం వచ్చిందనీ పేర్కొన్నారు. మేము ముదిరాజులం అందరం కలిసి బి.సి.మంత్రి అయిన మీకు నారాయణపేట పటణంలో బి.సి.ల తరపున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామనీ అన్ని ఏర్పాట్లు ముదిరాజులం చూసుకుంటామనీ సన్మానసభకు తప్పక రావాలని మంత్రిని కోరారు. అందుకు మంత్రి చిరునవ్వుతో ముందుగా ఇక్కడికి వచ్చి నన్ను సన్మానం చేసిన మీ అందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూ మీ అందరి ప్రోత్సహం, సహకారం, ఆశీస్సులు ఎల్లప్పుడు నాపై ఉండాలని అన్నారు. కొన్ని అధికారిక కార్యక్రమాలు పూర్తి చేసుకుని నేను మీకు తేది సమయం కేటాయిస్తాననీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరాఫ్ వినోద్ కుమార్ ,రమేష్, బుర్ర బసప్ప, చెట్టు కింది సాయిలు ,సాయప్ప బోకుల రాజు, కొనంగెరి జనార్ధన్, రాజు గబ్బర్ కాశ్మీరీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే పిల్లలకు గట్టి పునాదులు : మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రచార రథం ద్వారా బడిబాట ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం నారాయణపేట జిల్లా శాఖా కృషిని రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను కింది స్థాయిలో అందరికీ చేర్చాలని, వెనుకబడిన వర్గాలను సైతం విద్య ద్వారా ఉన్నత స్థితికి చేర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు. విభిన్నమైన ఆలోచనతో ప్రభుత్వ బడులకు ప్రవేశాలను పెంచే ప్రయత్నం ఎంతో మెచ్చుకోదగినదని అన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ, మక్తల్ మండల అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో మంత్రిని పూల మొక్కతో సత్కరించి, నోటు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు గురు రాజారావు, భీమిరెడ్డి, నాగార్జున, రాకేష్, పురుషోత్తం, నర్సిరెడ్డి, వెంకట్రాములు, శివశంకర్, శ్రీనివాస్ రావు, రవీందర్ రెడ్డి, రాజా ఆంజనేయులు, జగదీష్, రామాంజనేయులు, డి రవీందర్ రెడ్డి ,రఘు రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350